ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888


పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న ప్రజా రిపబ్లిక్ తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాల్లో బ్యూరోలు, జిల్లా స్టాఫర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Districts

సంపుటి - 02 సంచిక -310 | పేజీలు - 8 | వెల - 03/- | బుధవారం 25 ఫిబ్రవరి 2026

# నిబంధనల మార్పుతో కల్తీకి కుట్ర

## అసెంబ్లీలో నెయ్యి కల్తీపై చర్చ



- గత ప్రభుత్వ పెద్దలు బాధ్యత తీసుకోకపోవడం దుర్మార్గం: కల్తీ నెయ్యిపై సీఎం చంద్రబాబు
- టీటీడీ నెయ్యి సరఫరాలో భారీ కుంభకోణం జరిగిందన్న సీఎం చంద్రబాబు
- పక్కా ప్రణాళికతో నిబంధనలు మార్చి అనర్హులైన సంస్థలకు టెండర్లు
- జంతువుల కొవ్వు, రసాయనాలతో కల్తీ నెయ్యి తయారు చేశారని ఆరోపణ
- సిట్ నివేదికలోని అంశాలను, ఆధారాలను అసెంబ్లీలో బయటపెట్టిన ముఖ్యమంత్రి
- టీటీడీ చైర్మన్ పీఏ ఖాతాలో రూ.4.69 కోట్ల లంచం డబ్బు దొరికిందన్న చంద్రబాబు


**అమరావతి, ఫిబ్రవరి 24( రిపబ్లిక్ న్యూస్**

తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ)లో గత ప్రభుత్వ హయాంలో జరిగిన నెయ్యి సరఫరాలో భారీ కుంభకోణం జరిగిందని, ఇది దేవుడికే అపచారం చేసిన మహా పాపమని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరోపించారు. మంగళవారం శాసనసభలో ఆయన మాట్లాడుతూ, ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) నివేదికలో సంచలన విషయాలు ఆధారాలతో సహా ఉన్నాయని అన్నారు. పక్కా ప్రణాళికతో, వ్యవస్థీకృతంగా ఈ స్కామ్‌కు పాల్పడ్డారని, శ్రీవారి నైవేద్యానికి వాడే నెయ్యిని ప్రమాదకరమైన రసాయనాలు, జంతువుల కొవ్వుతో కల్తీ చేశారని తీవ్ర ఆరోపణలు చేశారు. దేవుడి విషయంలో జరిగిన ఈ మహా పాపంపై గత ప్రభుత్వ పెద్దలు బాధ్యత తీసుకోకుండా, బుకాయించడం దుర్మార్గమని ఆయన వ్యాఖ్యానించారు. మిగతా 2లో...

# 14 ఏళ్ల బాలికలకు ఉచిత హెచ్‌పీవీ టీకా

## సేవా తీర్థ్‌లో తొలి కేంద్రకేబినెట్ నిర్ణయాలు

- దేశవ్యాప్తంగా 14 ఏళ్ల బాలికలకు ఉచితంగా హెచ్‌పీవీ టీకాకు ఆమోదం
- కేరళ రాష్ట్రం పేరును అధికారికంగా 'కేరళం'గా మార్చేందుకు గ్రీన్ సిగ్నల్
- భారత్‌ను ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దేందుకు 'సేవా సంకల్ప్'
- రూ.12,236 కోట్లతో రైల్వే, మెట్రో సహా పలు మౌలిక ప్రాజెక్టులకు ఆమోదముద్ర



**న్యూఢిల్లీ ఫిబ్రవరి 24( రిపబ్లిక్ న్యూస్**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన కేంద్ర మంత్రివర్గం మంగళవారం పలు చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంది. నూతనంగా ప్రారంభమైన 'సేవా తీర్థ్' సముదాయంలో జరిగిన ఈ తొలి సమావేశంలో, దేశవ్యాప్తంగా బాలికలకు ఉచితంగా హెచ్‌పీవీ టీకా అందించడం, కేరళ పేరును 'కేరళం'గా మార్చడం సహా అనేక కీలక ప్రతిపాదనలకు ఆమోదముద్ర వేసింది. దీంతో పాటు, రాబోయే రోజుల్లో భారత్‌ను ప్రపంచంలోని మూడు అగ్రశ్రేణి ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా నిలబెట్టడమే లక్ష్యంగా 'సేవా సంకల్ప్' పేరిట ఒక తీర్మానాన్ని కూడా ఆమోదించింది.నేడు 'సేవా తీర్థ్' ప్రాంగణంలో జరిగిన ఈ సమావేశం దేశ ప్రగతి ప్రయాణంలో మిగతా 2లో...

# ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వకాలేజీలు..



- ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఖాళీలను యుద్ధప్రాతిపదికన భర్తీ
- ఖాళీల భర్తీపై మంత్రి లోకేశ్ కీలక ప్రకటన
- శాసనమండలిలో సభ్యుడి ప్రశ్నకు సమాధానమిస్తూ కీలక ప్రకటన

**అమరావతి, ఫిబ్రవరి 24( రిపబ్లిక్ న్యూస్**

రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఉన్న ఖాళీలను యుద్ధప్రాతిపదికన భర్తీ చేస్తామని, ప్రైవేటు కాలేజీలకు ధీటుగా వాటిని తీర్చిదిద్దుతామని విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. ఇవాళ శాసనమండలిలో అనంతపురం జిల్లాలో ప్రభుత్వ జూనియర్ కళాశాలల మంజూరుపై సభ్యుడు ఏ. శివరామిరెడ్డి మిగతా 2లో...

# టీటీడీ పాలకమండలే పూర్తి బాధ్యత

- గత ప్రభుత్వ అధినేత తప్పు చేశారని నేనెప్పుడూ చెప్పలేదు: కల్తీ నెయ్యి వ్యవహారంపై పవన్ కల్యాణ్
- తిరుమల లడ్డూ నెయ్యి కల్తీకి గత టీటీడీ పాలకమండలే పూర్తి బాధ్యత వహించాలన్న పవన్
- హిందూ ధర్మంపై దాడులు జరిగినప్పుడు అందరూ ఏకతాటిపై ఖండించాలని పిలుపు



**అమరావతి, ఫిబ్రవరి 24( రిపబ్లిక్ న్యూస్**

తిరుమల లడ్డూ ప్రసాదం తయారీలో వాడిన నెయ్యి కల్తీ వ్యవహారంలో గత ప్రభుత్వ అధినేత తప్పు చేశారని తాను ఎప్పుడూ నిందించలేదని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ఆనాడు నియమితులైన టీటీడీ పాలకమండలిదే

# సీఎస్ విజయానంద్‌పై హైకోర్టు ఆగ్రహం



- ఆయన వైఖరి కోర్టు ధిక్కరణ కిందకు వస్తుంది
- సుమోటో ధిక్కరణ కేసు ఎందుకు నమోదు చేయకూడదో నేడు కోర్టుకు హాజరై వివరణ ఇవ్వండి
- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి హైకోర్టు ఆదేశం

**అమరావతి, ఫిబ్రవరి 24( రిపబ్లిక్ న్యూస్**

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్‌పై హైకోర్టు మంగళవారం ఆగ్రహం వ్యక్తం చేసింది. మెయిన్స్ జవాబుపత్రాల మూ ల్యాంకనంలో అక్రమాల ఆరోపణల నేపథ్యంలో గ్రూప్-1 (2018 నోటిఫికేషన్) ద్వారా ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులను మిగతా 2లో...

# ప్రధాని తన ఇమేజ్ కోసమే ఒత్తిడికి తలొగ్గారు: రాహుల్ గాంధీ

- వాణిజ్య ఒప్పందంతో దేశ ప్రయోజనాలను తాకట్టు పెట్టారని ఆరోపణ
- రైతులు, టెక్స్‌టైల్ రంగానికి తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆందోళన
- భోపాల్ సభతో దేశవ్యాప్త కిసాన్ సమ్మేళన్‌లకు కాంగ్రెస్ శ్రీకారం



2లో.

# తెలంగాణ డీజీపీ ఎదుట లొంగిపోయిన అగ్రనేత దేవ్ జీ



- మావోయిస్టు పార్టీకి చెందిన నలుగురు అగ్రనేతలు పోలీసుల ఎదుట లొంగుబాటు
- వారిలో పొలిట్‌బ్యూరో, సెంట్రల్ కమిటీ సభ్యులు
- మావోయిస్టు తెలంగాణ రాష్ట్ర కమిటీ పూర్తిగా నిర్మూలమైందని పోలీసుల ప్రకటన
- ఆరోగ్య సమస్యలతో లొంగిపోయినా, రాజకీయ జీవితం కొనసాగిస్తానని చెప్పిన దేవ్ జీ
- లొంగిపోయిన నేతలకు రూ.25 లక్షలు, రూ.20 లక్షల చొప్పున ప్రభుత్వ పునరావాసం

2లో.

# దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం

- ఏపీ క్యాబినెట్ సమావేశంలో కీలక నిర్ణయం
- ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా సైన్స్, టెక్నాలజీ, ఇన్నోవేషన్ శాఖ ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం
- ధృవీకరణ పత్రాలున్న దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణానికి గ్రీన్ సిగ్నల్
- విశాఖలో రూ. 2,387 కోట్లతో సెమీకండక్టర్ పరిశ్రమ ఏర్పాటుకు మంత్రిమండలి ఆమోదం
- రాష్ట్రవ్యాప్తంగా పలు పర్యాటక, పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులకు పచ్చజెండా
- కల్తీ పాలు, డయేరియా ఘటనలపై సీఎం సీరియస్.. కఠిన చర్యలకు ఆదేశం

2లో.



# తెలంగాణ విమానాశ్రయ ప్రాజెక్టుల పురోగతిపై సమీక్ష

- కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడితో కిషన్‌రెడ్డి భేటీ
- వరంగల్, ఆదిలాబాద్, పెద్దపల్లి విమానాశ్రయాలపై చర్చ




**న్యూఢిల్లీ ఫిబ్రవరి 24( రిపబ్లిక్ న్యూస్**

తెలంగాణలోని వివిధ విమానాశ్రయ ప్రాజెక్టుల పురోగతిపై కేంద్ర పౌర విమానయాన మంత్రి కింజారపు రామ్మోహన్‌నాయుడుతో కలిసి కేంద్ర బొగ్గు గనుల మంత్రి కిషన్‌రెడ్డి సమీక్షించారు. రాజీవ్‌గాంధీ భవన్‌లోని కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడి కార్యాలయంలో మంగళవారం ఆయనతో కిషన్‌రెడ్డి మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణలోని విమానాశ్రయాల అభివృద్ధిపై పౌర విమానయాన శాఖ కార్యదర్శి సమీర్‌కుమార్, ఎయిర్‌పోర్ట్స్ మిగతా 2లో...

# ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ కాలేజీలు..

**మొదటి పేజీ తరువాయి**

అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు. కూటమి ప్రభుత్వంలో విద్యావ్యవస్థ బలోపేతానికి కట్టుబడి ఉన్నామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ... ఉమ్మడి అనంతపురం జిల్లాలో కొత్తగా 9 ప్రభుత్వ జూనియర్ కళాశాలలను మంజూరు చేసినట్టు చెప్పారు. వీటిలో అన్నింటికీ బోధన సిబ్బంది, 5 కళాశాలలకు బోధనేతర సిబ్బంది పోస్టులను కూడా మంజూరు చేశామని వివరించారు. అయితే, గత వైసీపీ ప్రభుత్వ హయాంలో విద్యాశాఖ తీవ్ర నిర్లక్ష్యానికి గురైందని ఆయన విమర్శించారు. "నేను విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించినప్పుడు, ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కాలేజీల్లో ఎంతమంది విద్యార్థులు ఉన్నారో, ఏ ఉపాధ్యాయుడు ఎక్కడ పనిచేస్తున్నారో కూడా సరైన డేటా లేదు. ఆ సమాచారాన్ని సేకరించడానికే నాకు 20 నెలల సమయం పట్టింది" అని లోకేశ్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీల అభివృద్ధికి తమ ప్రభుత్వం సమగ్ర ప్రణాళికతో ముందుకెళ్తోందని మంత్రి తెలిపారు. "ప్రైవేటు కాలేజీలకు దీటుగా ప్రభుత్వ కాలేజీలను తీర్చిదిద్దడంలో ఎలాంటి సందేహం లేదు. ఇందుకు అవసరమైన అధ్యాపకులను నియమిస్తాం. ల్యాబ్‌లు ఏర్పాటు చేస్తాం. పోటీ పరీక్షలకు అవసరమైన మెటీరియల్ కూడా అందిస్తాం" అని ఆయన హామీ ఇచ్చారు.

అలాగే ఇంటర్మీడియట్ విద్యలో మధ్యాహ్న భోజన పథకాన్ని తిరిగి ప్రారంభించామని, విద్యార్థులకు అవసరమైన పాఠ్యపుస్తకాలను ఉచితంగా అందిస్తున్నామని లోకేశ్ పేర్కొన్నారు. జూనియర్ కాలేజీల్లో ఖాళీల భర్తీ ప్రక్రియను అత్యంత వేగంగా పూర్తి చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఆయన మండలికి హామీ ఇచ్చారు.

## ప్రధాని తన ఇమేజ్ కోసమే ఒత్తిడికి తలొగ్గారు: రాహుల్ గాంధీ

**న్యూఢిల్లీ ఫిబ్రవరి 24( రిపబ్లిక్ న్యూస్**

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. అమెరికాతో కుదిరిన వాణిజ్య ఒప్పందం కోసం ప్రధాని మోదీ దేశ ప్రయోజనాలను తాకట్టు పెట్టారని, అమెరికా ఒత్తిడికి పూర్తిగా లొంగిపోయారని ఆయన ఆరోపించారు. మంగళవారం భోపాల్‌లో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన 'మహా కిసాన్ సమ్మేళన్'లో రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ ఒప్పందం ప్రకారం, రాబోయే ఐదేళ్లలో భారత్ అమెరికా నుంచి రూ.9 లక్షల కోట్ల విలువైన వస్తువులను కొనుగోలు చేయాల్సి ఉంటుందని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. దీనివల్ల దేశీయ పరిశ్రమలు, ముఖ్యంగా వ్యవసాయ, టెక్స్‌టైల్ రంగాలు తీవ్రంగా దెబ్బతింటాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. "టెక్స్‌టైల్ రంగాన్ని ఇప్పటికే నాశనం చేశారు. బంగ్లాదేశ్‌కు సున్నా శాతం సుంకాలు ఇచ్చిన అమెరికా, తమ నుంచి పత్తి కొనాలంటూ భారత్‌పై ఒత్తిడి తెస్తోంది" అని రాహుల్ విమర్శించారు. "తన రాజకీయ భవిష్యత్తును, వ్యక్తిగత ఇమేజ్‌ను కాపాడుకోవడానికే నరేంద్ర మోదీజీ ఒత్తిడికి తలొగ్గారు" అని రాహుల్ ఆరోపించారు. ఈ ఒప్పందాన్ని వెంటనే రద్దు చేయాలని ఆయన ప్రధానిని డిమాండ్ చేశారు. ఈ ఒప్పందానికి సంబంధించి ఈమెయిళ్లు, వీడియోలతో సహా కీలక ఆధారాలు తన వద్ద ఉన్నాయని, వాటిని ఇంకా బయటపెట్టలేదని ఆయన తెలిపారు. భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా తలపెట్టిన కిసాన్ సమ్మేళనాలకు ఈ సభతో శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా పాల్గొన్నారు. ఈ ఒప్పందం వల్ల పత్తి, సోయాబీన్, మొక్కజొన్న వంటి పంటలకు ప్రమాదం వాటిల్లుతుందని, రైతుల జీవనోపాధి దెబ్బతింటుందని కాంగ్రెస్ నేతలు వాదిస్తున్నారు. మహారాష్ట్ర సహా పలు రాష్ట్రాల్లో త్వరలో ఇలాంటి సభలు నిర్వహించనున్నారు.

## దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం

**ఏపీ క్యాబినెట్ సమావేశంలో కీలక నిర్ణయం**

అమరావతి, **ఫిబ్రవరి 24( రిపబ్లిక్ న్యూస్** ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు గ్రామ స్థాయి వరకు చేరేలా మంత్రులు, అధికారులు సమన్వయంతో పని చేయాలని రాష్ట్ర కేబినెట్ సమావేశంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. మంత్రులు తమ శాఖల్లో జరుగుతున్న కార్యక్రమాలను ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకెళ్లాలని సీఎం దిశానిర్దేశర చేశారు. ఏడాది పొడవునా ప్రజల్లో తిరిగి చేసే సేవలను అసెంబ్లీలో ఒకరోజు సమర్థంగా వివరించగలిగితే, అది ప్రతి ఇంటికీ చేరినట్లే అవుతుందని ఆయన అన్నారు. ప్రభుత్వానికి రోజూ ఒక పరీక్షలాంటిదని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం కోసం బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. అసెంబ్లీలో తమ శాఖలపై పూర్తి అవగాహనతో సమాధానాలు ఇవ్వాలని, స్టేట్మెంట్లు స్పష్టంగా ఉండాలని ఆయన పేర్కొన్నారు. శాఖలపై మరింత పట్టు సాధించి ప్రజలకు సరిగ్గా వివరించాల్సిన బాధ్యత మంత్రులదేనని స్పష్టం చేశారు. వికలాంగుల ధ్రువపత్రాలు కలిగిన వారికి ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించే ప్రతిపాదనను మంత్రివర్గం ఆమోదించింది. అలాగే ఈ నెల 28న సామాజిక భద్రత పెన్షన్లు పంపిణీ చేయనున్నట్లు ప్రకటించారు. అదే రోజు అసెంబ్లీకి సెలవు ఇవ్వాలని కూడా నిర్ణయించారు. ప్రతిపక్షం నిర్మాణాత్మకంగా వ్యవహరించకుండా రాజకీయాలకే పరిమితమవుతోందని సీఎం విమర్శించారు. అసెంబ్లీ చర్చలు అర్థవంతంగా ఉండాలని, ప్రజా సమస్యలపై చర్చించాల్సిన అవసరం ఉందని తెలిపారు. శ్రీకాకుళంలో డయేరియా కేసులు, రాజమండ్రిలో కల్తీ పాలు ఘటనలకు సంబంధించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని.. అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. ప్రజల ఆరోగ్యం, భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యాన్నీ సహించబోమని హెచ్చరించారు. అలాగే మంత్రులు, ఎమ్మెల్యేల ప్రసంగాలను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సహాయంతో విశ్లేషిస్తున్నామని సీఎం వెల్లడించారు. అసెంబ్లీలో ఎవరు ఎలా మాట్లాడుతున్నారో, ప్రజలకు ఎంత ఉపయోగపడుతున్నారో పరిశీలిస్తున్నామని తెలిపారు. ప్రజల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని, అంతా సమర్థవంతంగా పనిచేయాలని సీఎం పిలుపునిచ్చారు.

## తెలంగాణ విమానాశ్రయ ప్రాజెక్టుల పురోగతిపై సమీక్ష

**మొదటి పేజీ తరువాయి**

అథారిటీ ఆఫ్ ఇండియా చైర్మన్ విపిన్‌కుమార్‌తో కలిసి సమగ్రంగా చర్చించారు. వరంగల్, ఆదిలాబాద్, పెద్దపల్లి సహా తెలంగాణలో ప్రతిపాదిత, పనులు జరుగుతున్న విమానాశ్రయ ప్రాజెక్టులపై విస్తృతస్థాయిలో కేంద్రమంత్రులు చర్చించారు. ప్రాజెక్టుల వేగవంతమైన అమలుకు అవసరమైన చర్యలు, కేంద్రం, రాష్ట్రాల మధ్య సమన్వయం వంటి అంశాలపై లోతైన సమీక్ష నిర్వహించారు. ప్రాజెక్టులు ఆలస్యం కాకుండా.. వేగంగా పూర్తయ్యేలా.. సమయానుకూలంగా సమీక్ష నిర్వహించాలని ఇద్దరు మంత్రులు నిర్ణయించారు. వరంగల్ విమానాశ్రయం విషయంలో మొత్తం 953 ఎకరాల భూమి విమానాశ్రయం కోసం అందుబాటులోకి వచ్చినట్లు అధికారులు తెలియజేశారు. దీంతో 2,500 మీటర్ల రన్‌వే నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. వచ్చే జూన్‌లో శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించేలా కార్యాచరణను సిద్ధం చేస్తున్నామని అధికారులు చెప్పారు. మరోవైపు ఆదిలాబాద్‌లో విమానాశ్రయం కోసం భూసేకరణ ప్రక్రియ ఇంకా ప్రారంభం కాలేదని, అయితే రన్‌వే నిర్మాణానికి రక్షణ మంత్రిత్వ శాఖ పరిధిలో ఉన్న ప్రస్తుత భూమిని వినియోగించనున్నట్లు అధికారులు తెలిపారు. పెద్దపల్లిలో విమానాశ్రయం కోసం 980 ఎకరాల భూమిని గుర్తించామని.. దీనికి సంబంధించిన ఫీజిబిలిటీ స్టడీ కూడా జరుగుతున్నట్లు ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా చైర్మన్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణలో విమానాశ్రయ మౌలిక వసతుల అభివృద్ధికి సంపూర్ణ మద్దతు అందించేందుకు కట్టుబడి ఉందని మంత్రులు స్పష్టం చేశారు.

## కేరళ ఇకపై కేరళం..

**పేరు మార్పు ప్రతిపాదనకు కేంద్ర కేబినెట్ ఆమోదం**

కేరళ రాష్ట్రం పేరును అధికారికంగా 'కేరళం'గా మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. ఈ మేరకు కేరళ రాష్ట్ర ప్రభుత్వం పంపిన ప్రతిపాదనకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన మంగళవారం సమావేశమైన కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయంతో కేరళ ప్రజల చిరకాల డిమాండ్ నెరవేరనుంది. మలయాళ భాషలో కేరళ రాష్ట్రాన్ని 'కేరళం' అనే పిలుస్తారు. ఈ స్థానిక ఉచ్చారణకు అనుగుణంగా అధికారిక పేరును కూడా మార్చాలని కోరుతూ ముఖ్యమంత్రి పినరయి విజయన్ నేతృత్వంలోని ప్రభుత్వం 2024 జూన్ 24న శాసనసభలో ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్రానికి పంపింది. ఈ ప్రతిపాదనకే ఇప్పుడు కేంద్ర కేబినెట్ ఆమోదముద్ర వేసింది. గతంలో 2023లోనూ ఇలాంటి తీర్మానం చేసిన విషయం తెలిసిందే. కేంద్ర మంత్రివర్గం ఆమోదం తర్వాత ఈ ప్రక్రియ మరో దశకు చేరుతుంది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ప్రకారం, రాష్ట్రపతి 'కేరళ (పేరు మార్పు) బిల్లు, 2026'ను రాష్ట్ర శాసనసభ అభిప్రాయం కోసం పంపుతారు. అక్కడి నుంచి ఆమోదం లభించాక, ఈ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెడతారు. పార్లమెంట్ ఉభయ సభల్లో ఆమోదం పొందిన తర్వాత రాజ్యాంగ సవరణ ద్వారా పేరు మార్పు అధికారికంగా అమల్లోకి వస్తుంది. వచ్చే ఏప్రిల్-మే నెలల్లో కేరళ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న తరుణంలో ఈ నిర్ణయం వెలువడటం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది.

# నిబంధనల మార్పుతో కల్తీకి కుట్ర

**మొదటి పేజీ తరువాయి**

ఈ కుంభకోణానికి బీజం టెండర్ నిబంధనల మార్పుతోనే పడిందని చంద్రబాబు వివరించారు. తమకు అనుకూలమైన, అనర్హత ఉన్న సంస్థలకు కాంట్రాక్ట్ కట్టబెట్టేందుకు గత ప్రభుత్వం నిబంధనలను పూర్తిగా నీరుగార్చిందని ఆరోపించారు.

రోజుకు 4 లక్షల లీటర్ల పాలు సేకరించాలనే నిబంధనను పూర్తిగా తొలగించారు. నెయ్యి తయారీలో అనుభవాన్ని మూడేళ్ల నుంచి ఏడాదికి కుదించారు. డైరీల వార్షిక టర్నోవర్‌ను రూ.250 కోట్ల నుంచి రూ.150 కోట్లకు తగ్గించారు. సాంకేతిక అధ్యయనం, ఫీల్డ్ విజిట్ వంటి కీలక ప్రక్రియలకు పూర్తిగా మినహాయింపు ఇచ్చారు. ఈ మార్పులతో అర్హత లేని 'బోలే బాబా', 'వైష్ణవి డైరీ' వంటి షెల్ కంపెనీలకు నెయ్యి సరఫరా చేసే అవకాశం కల్పించారని సీఎం పేర్కొన్నారు.

### జంతువుల కొవ్వు, డిటర్జెంట్లతో కల్తీ

సరఫరా చేసిన నెయ్యి అసలు నెయ్యే కాదని, అది రసాయనాల మిశ్రమమని సిట్ నివేదికలోని అంశాలను చంద్రబాబు ఉటంకించారు. నెయ్యి తయారీకి రిఫైన్డ్ పామాయిల్, పామ్ కెర్నల్ ఆయిల్‌ను బేస్‌గా వాడారని తెలిపారు. రంగు కోసం 'బీటా కెరాటిన్', వాసన కోసం 'ఎసిటిక్ యాసిడ్ ఈస్టర్', నురుగు కోసం డిటర్జెంట్లలో వాడే 'లబ్సా యాసిడ్' వంటి ప్రమాదకర రసాయనాలు వాడినట్లు వెల్లడించారు.

అంతేకాకుండా, 2024 జూలైలో వచ్చిన ఎన్డీబీ నివేదిక ప్రకారం నెయ్యిలో జంతువుల కొవ్వు (బీఫ్ టాలో) అవశేషాలు ఉన్నట్లు తేలిందని, ఇది భక్తుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసే చర్య అని ఆవేదన వ్యక్తం చేశారు.

### అధికారుల లంచాలు, నివేదికల తొక్కివేత

ఈ మొత్తం వ్యవహారంలో భారీగా లంచాలు చేతులు మారాయని చంద్రబాబు ఆరోపించారు. అప్పటి టీటీడీ చైర్మన్ వై.వి. సుబ్బారెడ్డి పీఏ చిన్నప్పన్న బ్యాంకు ఖాతాలో రూ.4.69 కోట్ల లంచం డబ్బును సిట్ గుర్తించిందని తెలిపారు. కిలో నెయ్యికి రూ.25 చొప్పున చిన్నపన్న కమీషన్ డిమాండ్ చేశారని ఆరోపించారు.

ప్లాంట్ తనిఖీలకు వెళ్లిన అధికారులకు ఖరీదైన ఫోన్లు, బంగారం, వెండి నాణేలు లంచంగా ఇచ్చి అనుకూల నివేదికలు తెచ్చుకున్నారని అన్నారు. 2022లోనే సీఎఫ్టీఆర్ఐ ఇచ్చిన నివేదికలో నెయ్యి కల్తీ అని (బీటా సిటోస్ట్రాల్ పాజిటివ్) స్పష్టంగా ఉన్నా, అప్పటి టీటీడీ బోర్డు ఆ నివేదికను తొక్కిపెట్టిందని చంద్రబాబు ఆరోపించారు. బ్లాక్‌లిస్ట్‌లో పెట్టినప్పటికీ 'బోలే బాబా' సంస్థ 'వైష్ణవి', 'మాల్గంగ' వంటి షెల్ కంపెనీల ద్వారా కల్తీ నెయ్యి సరఫరాను కొనసాగించిందని వివరించారు.

సిట్ దర్యాప్తులో భాగంగా నకిలీ ల్యాబ్ రిపోర్టులు, ఫేక్ ఇన్వాయిస్‌లు, లంచాల వివరాలున్న డైరీలు, రసాయనాల డ్రమ్ములు స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. ఈ కేసులో నేరపూరిత కుట్ర (120బి), ఆహార కల్తీ (272, 273), మోసం (420), మత మనోభావాలను దెబ్బతీయడం (295ఎ), అవినీతి నిరోధక చట్టం కింద కేసులు నమోదు చేసినట్లు చంద్రబాబు సభకు వివరించారు.

# టీటీడీ పాలకమండలే పూర్తి బాధ్యత

**మొదటి పేజీ తరువాయి**

అసెంబ్లీలో ఈ అంశంపై జరిగిన చర్చలో ఆయన మాట్లాడుతూ, దోషులను వెనకేసుకు రాకుండా, చట్ట ప్రకారం విచారణకు సహకరించాలని సూచించారు. ఈ వ్యవహారంపై సీఎం చంద్రబాబు ఎన్డీఏ సమావేశంలో నేషనల్ డైరీ డెవలప్‌మెంట్ బోర్డు (ఎన్డీడీబీ) నివేదికను ప్రస్తావించిన తర్వాతే తనకు పూర్తి వివరాలు తెలిశాయన్నారు.

### పాల చుక్క లేకుండా రసాయనాలతో నెయ్యి

సీబీఐ నేతృత్వంలోని ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) నివేదికలోని అంశాలను పవన్ కల్యాణ్ సభలో వివరించారు. లడ్డూల కోసం వినియోగించిన 68 లక్షల కిలోల నెయ్యిలో పాల చుక్క కూడా లేదని, పామాయిల్, ప్రమాదకర రసాయనాలతో దాన్ని తయారు చేశారని సిట్ తేల్చి చెప్పిందన్నారు. ఈ కేసులో 36 మందిని నిందితులుగా చేర్చారని, ఇది శ్రీవారి ప్రసాదాన్ని అపవిత్రం చేసేందుకు ప్రణాళిక ప్రకారం జరిగిన కుట్రగా సిట్ అభివర్ణించిందని తెలిపారు. 2019-24 మధ్య కాలంలో విక్రయించిన 48 కోట్ల లడ్డూలలో సుమారు 20 కోట్ల లడ్డూలు ఈ నకిలీ నెయ్యితోనే తయారయ్యాయని టీటీడీ రికార్డులు చెబుతున్నాయని, తద్వారా 11 కోట్ల మంది భక్తుల మనోభావాలను దెబ్బతీశారని ఆవేదన వ్యక్తం చేశారు. అయోధ్య రామమందిర ప్రారంభోత్సవానికి పంపిన లక్ష లడ్డూలు కూడా ఈ కల్తీ నెయ్యితో చేసినవేనని ఆయన పేర్కొన్నారు.

### టెండర్ నిబంధనల మార్పుతోనే కుట్ర

గత ప్రభుత్వ హయాంలో తమకు నచ్చిన సంస్థలకు నెయ్యి సరఫరా కాంట్రాక్టులు కట్టబెట్టేందుకే ప్రణాళిక ప్రకారం టెండర్ నిబంధనలను నీరుగార్చారని పవన్ ఆరోపించారు. నెయ్యి సరఫరా చేసే సంస్థకు ఉండాల్సిన కనీస వార్షిక టర్నోవర్‌ను రూ.250 కోట్ల నుంచి రూ.150 కోట్లకు తగ్గించారని, రోజుకు 4 లక్షల లీటర్ల పాలు సేకరించాలన్న నిబంధనను తొలగించారని, మూడేళ్ల అనుభవాన్ని ఏడాదికి కుదించారని వివరించారు. ఈ మార్పుల తర్వాత కాంట్రాక్టు దక్కించుకున్న 'బోలే బాబా', 'వైష్ణవి డైరీస్' వంటి సంస్థలకు కనీస అర్హతలు కూడా లేవని సిట్ చార్జిషీట్‌లో పేర్కొన్నట్లు తెలిపారు.ం

### ఇది హిందూ ధర్మంపై దాడి

ఈ వ్యవహారంపై తాను స్పందించకపోవడం పట్ల పశ్చాత్తాపంతోనే దీక్ష చేశానని పవన్ గుర్తుచేసుకున్నారు. ఇది కేవలం కల్తీ వ్యవహారం కాదని, హిందూ ధర్మంపై జరిగిన దాడిగా ఆయన అభివర్ణించారు. "ఇదే ఘటన ఏ ఇతర మతానికి జరిగినా దేశం, ప్రపంచం గగ్గోలు పెట్టేవి. హిందువులు కులాల పేరుతో విడిపోయి ఉండటం వల్లే మన ధర్మంపై దాడులు జరుగుతున్నప్పుడు తీవ్రత ఉండటం లేదు. ఇతర మతాల వారి ఐక్యతను చూసి మనం నేర్చుకోవాలి," అని అన్నారు. తప్పు చేసిన వారిని వెనకేసుకొస్తున్న వారు తిరుమల వెళ్లి ఆ స్వామి కళ్లలోకి ఎలా చూడగలరని ప్రశ్నించారు. శ్రీకృష్ణదేవరాయులు తన ఆముక్త మాల్యదలో చెప్పిన పద్యాన్ని ఉటంకిస్తూ, దేవుడి సొమ్ముపై ఆశ ఉన్నవారికి ఆలయ అధికారం ఇవ్వరాదని, అలా ఇస్తే రాజ్యమే నాశనమవుతుందని ఆ పద్యం చెబుతోందని, గత ప్రభుత్వంలో సరిగ్గా అదే జరిగిందని పవన్ విమర్శించారు. ఈ పాపానికి పాల్పడిన దోషులు ఎవరైనా వారికి శిక్ష పడాల్సిందేనని, చట్టం తన పని తాను చేసుకుపోతుందని స్పష్టం చేశారు. హిందూ ధర్మంపై దాడులు జరిగినప్పుడు పార్టీలకు అతీతంగా అందరూ ఏకకంఠంతో ఖండించాలని ఆయన పిలుపునిచ్చారు.

## తెలంగాణ డీజీపీ ఎదుట లొంగిపోయిన మావోయిస్టు అగ్రనేత దేవ్ జీ

**హైదరాబాద్,ఫిబ్రవరి 24( రిపబ్లిక్ న్యూస్**

తెలంగాణలో నక్సల్ ఉద్యమానికి భారీ ఎదురుదెబ్బ తగిలింది. నిషేధిత సీపీఐ (మావోయిస్టు) పార్టీకి చెందిన ఇద్దరు అగ్రశ్రేణి నాయకులతో సహా మొత్తం నలుగురు కీలక నేతలు మంగళవారం పోలీసుల ఎదుట లొంగిపోయారు. ప్రస్తుతం మావోయిస్టు పార్టీ తాత్కాలిక కార్యదర్శి, పొలిట్‌బ్యూరో సభ్యుడు తిప్పిరి తిరుపతి (దేవ్ జీ), కేంద్ర కమిటీ సభ్యుడు మల్లా రాజిరెడ్డి (సంగ్రామ్), తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శి బడే చొక్కారావు (దామోదర్), రాష్ట్ర కమిటీ సభ్యుడు నూనె నరసింహారెడ్డి (గంగన్న) హైదరాబాద్‌లో డీజీపీ శివధర్ రెడ్డి సమక్షంలో లొంగిపోయారు. ఈ లొంగుబాటుతో మావోయిస్టు తెలంగాణ రాష్ట్ర కమిటీ పూర్తిగా నిర్మూలించబడినట్లేనని పోలీసులు ప్రకటించారు.

లొంగిపోయిన నేతలు దశాబ్దాలుగా అజ్ఞాతంలో కొనసాగుతూ పార్టీలో అత్యున్నత స్థాయి బాధ్యతలు నిర్వర్తించారు. 40 ఏళ్లకు పైగా అజ్ఞాతంలో ఉన్న దేవ్ జీ, 46 ఏళ్లకు పైగా అజ్ఞాతంలో ఉన్న మల్లా రాజిరెడ్డి వంటి సీనియర్లు జనజీవన స్రవంతిలోకి రావడం ఉద్యమాన్ని తీవ్రంగా బలహీనపరిచిందని డీజీపీ శివధర్ రెడ్డి మీడియా సమావేశంలో తెలిపారు. ప్రభుత్వం ప్రకటించిన పునరావాస పథకంలో భాగంగా దేవ్ జీ, మల్లా రాజిరెడ్డిలకు ఒక్కొక్కరికి రూ.25 లక్షలు, బడే చొక్కారావు, నూనె నరసింహారెడ్డిలకు ఒక్కొక్కరికి రూ.20 లక్షల చొప్పున రివార్డు అందజేయనున్నట్లు వెల్లడించారు. ఇంకా 11 మంది తెలంగాణకు చెందిన మావోయిస్టులు అజ్ఞాతంలో ఉన్నారని, వారు కూడా లొంగిపోవాలని పిలుపునిచ్చారు. మావోయిస్టు అగ్రనేత ముప్పాళ్ల లక్ష్మణ్ రావు (గణపతి) అడవుల్లో లేరని, బయట ఎక్కడో ఆశ్రయం పొందుతున్నారని డీజీపీ పేర్కొన్నారు.

### రాజకీయ జీవితం కొనసాగిస్తా: దేవ్ జీ

ఈ సందర్భంగా మావోయిస్టు నేత దేవ్ జీ మాట్లాడుతూ, అనారోగ్య కారణాల రీత్యా తాను రహస్య జీవితాన్ని వదిలి బహిరంగ జీవితంలోకి రావాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. అయితే, ఇది కేవలం వ్యక్తిగత జీవితం కోసం కాదని, ప్రజల సమస్యలపై చట్టబద్ధమైన పద్ధతుల్లో (లీగల్ ఫ్రేమ్‌వర్క్‌లో) పనిచేయాలని నిర్ణయించుకున్నట్లు స్పష్టం చేశారు. "దశాబ్దాల తరబడి నేను నమ్మిన సిద్ధాంతం గైడెన్స్‌గా ఇకపై రాజకీయ జీవితాన్ని కొనసాగించాలనుకుంటున్నాను" అని ఆయన అన్నారు. విలేకరులు అడిగిన పలు ప్రశ్నలకు ఆయన నేరుగా సమాధానం ఇవ్వలేదు. తొందరపడి మాట్లాడితే అపార్థాలకు, అనవసరపు చర్చలకు దారితీస్తుందని, తన భవిష్యత్ రాజకీయ జీవితానికి ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశంతోనే ప్రస్తుతం అన్ని విషయాలు పంచుకోలేకపోతున్నానని వివరించారు. త్వరలోనే ఇంటర్వ్యూల రూపంలో అన్ని ప్రశ్నలకు వివరంగా సమాధానమిస్తానని హామీ ఇచ్చారు. ఈ పరిణామం తెలంగాణలో మావోయిస్టు ఉద్యమ భవిష్యత్తుపై తీవ్ర ప్రభావాన్ని చూపుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# 14 ఏళ్ల బాలికలకు ఉచిత హెచ్‌పీవీ టీకా

**మొదటి పేజీ తరువాయి**

ఒక కొత్త అధ్యాయానికి నాంది అని కేబినెట్ అభివర్ణించింది. వలసవాద గతం నుంచి ఆత్మవిశ్వాసంతో కూడిన నవ భారతం వైపు సాగుతున్న ప్రయాణానికి ఈ నూతన పరిపాలనా కేంద్రం ఒక శక్తివంతమైన చిహ్నమని తీర్మానంలో పేర్కొన్నారు. 'సేవా తీర్థ్' అనే పేరు సేవ, బాధ్యత, అంకితభావాలకు ప్రతిరూపమని, ఇక్కడ పరిపాలనను ఒక పవిత్ర యాత్రగా భావిస్తామని వివరించారు. ఈ సమావేశంపై ప్రధాని మోదీ ట్వీట్ చేస్తూ.. "స్వదేశీ ఆలోచన, ఆధునిక దృక్పథం, 140 కోట్ల ప్రజల అపార సామర్థ్యంతో భారతదేశాన్ని మరింత శక్తివంతంగా తీర్చిదిద్దేందుకు సంకల్పం చేశాం" అని తెలిపారు. ఈ సమావేశంలో తీసుకున్న ముఖ్య నిర్ణయాల్లో భాగంగా, బాలికల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తూ దేశవ్యాప్తంగా 14 ఏళ్ల బాలికలకు ఉచితంగా గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నిరోధక (హెచ్‌పీవీ) 'గర్డాసిల్' టీకాను అందించే కార్యక్రమానికి పచ్చజెండా ఊపారు. అదేవిధంగా, కేరళ రాష్ట్రం పేరును అధికారికంగా 'కేరళం'గా మార్చే ప్రతిపాదనను కూడా కేబినెట్ ఆమోదించింది.

మౌలిక సదుపాయాల కల్పనకు ఊతమిస్తూ సుమారు రూ.12,236 కోట్ల విలువైన ప్రాజెక్టులకు కేంద్ర మంత్రివర్గం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇందులో అహ్మదాబాద్ మెట్రో ఫేజ్-2 ప్రాజెక్టు, జబల్‌పూర్ రైల్వే లైన్ డబ్లింగ్ పనులు ఉన్నాయి. వీటితో పాటు దేశవ్యాప్తంగా విద్యుత్ సరఫరా వ్యవస్థను బలోపేతం చేసే సంస్కరణలకు కూడా ఆమోదం లభించింది.

ప్రభుత్వ పరిపాలన అధికార కేంద్రంగా కాకుండా, ప్రజల సాధికారతకు కేంద్రంగా పనిచేయాలని 'సేవా సంకల్ప్' తీర్మానంలో స్పష్టం చేశారు. 'నాగరిక దేవో భవ' (పౌరుడే దైవం) అనే సూత్రాన్ని పాటిస్తూ, ప్రతి నిర్ణయం 140 కోట్ల ప్రజల సేవకే అంకితమవుతుందని పేర్కొన్నారు. గత దశాబ్దంలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటకు తీసుకురావడాన్ని గుర్తుచేస్తూ.. 'రిఫార్మ్ ఎక్స్‌ప్రెస్' వేగంతో భారత్‌ను త్వరలోనే ప్రపంచంలోని టాప్-3 ఆర్థిక శక్తిగా నిలబెట్టేందుకు దృఢ సంకల్పం తీసుకున్నట్లు తెలిపారు. మొత్తం మీద, ఈ సమావేశం 2047 నాటికి 'వికసిత భారత్' లక్ష్యాన్ని సాధించే దిశగా ఒక బలమైన పునాది వేసిందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# సీఎస్ విజయానంద్‌పై హైకోర్టు ఆగ్రహం

**మొదటి పేజీ తరువాయి**

కీలక పోస్టుల నుండి అప్రాధాన్యత పోస్టులకు మార్చాలని ఇచ్చిన ఉత్తర్వులను అమలు చేసి, రిజిస్ట్రార్ జ్యుడీషియల్‌కు నివేదిక సమర్పించకపోవడంపై తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. సీఎస్ వ్యవహారశైలి కోర్టు ధిక్కరణ కిందికి వస్తుందని వ్యాఖ్యానించింది. ఆయనపై సుమోటో కోర్టుధిక్కరణ కేసు ఎందుకు నమోదు చేయకూడదో బుధవారం కోర్టు ముందు వివరణ ఇవ్వాలని సీఎవీసను ఆదేశించింది. విచారణను బుధవారానికి వాయిదా వేసింది. ఈ మేరకు న్యాయమూర్తులు జస్టిస్ బట్టుదేవానంద్, జస్టిస్ హరిహరనాథశర్మ ధర్మాసనం ఉత్తర్వులు ఇచ్చింది. 2018లో ఇచ్చిన నోటిఫికేషన్ ఆధారంగా 169 పోస్టుల భర్తీకి ఏపీపీఎస్సీ నిర్వహించిన గ్రూప్-1 మెయిన్స్ పరీక్ష జవాబుపత్రాల మూల్యాంకనంలో భారీగా అక్రమాలు చోటు చేసుకున్నాయని హైకోర్టు సింగిల్ జడ్జి నిర్ధారించారు. 2022 మే26న ఏపీపీఎస్సీ ఇచ్చిన గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థుల జాబితాను రద్దు చేశారు. తాజాగా మళ్లీ మెయిన్స్ నిర్వహించాలని, ఎంపిక ప్రక్రియను ఆరు నెలల్లో పూర్తి చేయాలని ఆదేశిస్తూ 2024 మార్చి 13న తీర్పు ఇచ్చారు. ఈ తీర్పును సవాల్ చేస్తూ ఏపీపీఎస్సీ, ఉద్యోగాలు పొందిన కొందరు అభ్యర్థులు హైకోర్టులో అప్పీల్ చేశారు. అప్పీళ్లపై ఇటీవల విచారణ జరిపిన ధర్మాసనం.. పలువురు అభ్యర్థుల అనుబంధ పిటిషన్లను పరిష్కరించింది. జవాబు పత్రాల మూల్యాంకనంలో అక్రమాల ఆరోపణల్లో వాస్తవాలను తేల్చేందుకు సిట్ ఏర్పాటు చేయాలని ఆదేశించింది. అలాగే ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులందరినీ తదుపరి ఉత్తర్వులు ఇచ్చే వరకు కీలక పోస్టుల నుండి అప్రాధాన్యత పోస్టులకు మార్చాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది.

# పారదర్శకంగా, సమగ్రంగా డేటా సేకరణ చేయాలి

**దేశ అభివృద్ధికి బలమైన పునాది - ఖచ్చితమైన జనగణన గణాంకాలు -జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా**






**నంద్యాల, బ్యూరో,ఫిబ్రవరి 24 (రిపబ్లిక్ న్యూస్):** దేశ అభివృద్ధి ప్రణాళికలకు జనగణన గణాంకాలు బలమైన పునాది వంటివని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. మంగళవారం నంద్యాల పట్టణంలోని అయ్యలూరు మెట్టలో ఉన్న ఎస్విఆర్ ఇంజనీరింగ్ కాలేజిలో నిర్వహించిన జనగణన శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ దేశ అభివృద్ధి ప్రణాళికలకు జనగణన గణాంకాలు బలమైన పునాది వంటివని ఖచ్చితమైన, సమగ్రమైన మరియు పారదర్శక సమాచార సేకరణ ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకు స్పష్టమైన దిశానిర్దేశం లభిస్తుందని తెలిపారు. జనగణన ప్రక్రియలో ప్రతి అధికారి అత్యంత బాధ్యతతో వ్యవహరించాలని, ఇంటింటి సమాచారాన్ని ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం నమోదు చేయాలని ఆదేశించారు. సేకరించిన గణాంకాల ఆధారంగానే విద్య, వైద్యం, ఉపాధి, గృహనిర్మాణం మరియు మౌలిక వసతుల ప్రణాళికలు రూపుదిద్దుకుంటాయని పేర్కొన్నారు. కాబట్టి ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా అప్రమత్తంగా పని చేయాలని సూచించారు.

**జనాభా గణన ముఖ్య సూచనలు**

దూప్లికేషన్ నివారణ:లి ఒకే వ్యక్తి వివరాలు రెండుసార్లు నమోదు కాకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి. ముఖ్యంగా ఇతర ప్రాంతాల్లో చదువుకునే లేదా ఉద్యోగం చేసే వారి నమోదుపై స్పష్టత తీసుకోవాలి.

**-ఒకే చోట నమోదు:** వ్యక్తి ఎక్కడ నమోదు కావాలనుకుంటున్నారో నిర్ధారించుకుని, ఒకే చోట నమోదు చేయాలి.

**-సంస్థాగత గణన:** హాస్టళ్లు, ఆశ్రమాలు, ఎన్‌జీఓలు నిర్వహించే వసతి గృహాలలో నివసించే వారిని 'ఇన్స్టిట్యూషన్' కింద పరిగణించి నమోదు చేయాలి.

**-శిక్షణ ప్రాముఖ్యత:** ఎన్నికల శిక్షణకు ఇచ్చే ప్రాధాన్యతతోనే సెన్సస్ శిక్షణను కూడా తీసుకోవాలని, శిక్షణలో నేర్చుకున్న అంశాలను కిందిస్థాయి సిబ్బందికి సమగ్రంగా వివరించాలని సూచించారు.

**-అధికారుల సహకారం:** సిపిఓ, స్టాటిస్టికల్ అధికారులు మరియు ఛార్జ్ అధికారులు క్షేత్రస్థాయి సిబ్బందికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని తెలిపారు.

**-గౌరవ వేతనం:** విధులు పూర్తి చేసిన అనంతరం నిబంధనల ప్రకారం సిబ్బందికి, ఛార్జ్ అధికారులకు గౌరవ వేతనం మరియు ఇతర ఖర్చులు చెల్లించబడతాయని వెల్లడించారు.

**ఖచ్చితమైన డేటా లక్ష్యం:**

జిల్లాకు సంబంధించిన 'ప్యూర్ డేటా' సేకరణే ప్రధాన లక్ష్యమని, పర్ఫెక్షన్‌తో పని చేయాలని నొక్కి చెప్పారు.

**ప్రశ్నావళి మరియు సేకరించాల్సిన వివరాలు**

ఈ జనాభా గణనలో మొత్తం 33 ప్రశ్నలు ఉంటాయని తెలిపారు. వీటి ద్వారా సేకరించిన సమాచారం ప్రభుత్వ విధానాల రూపకల్పనకు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.

నివాస గృహం కచ్చా లేదా పక్కా ఇల్లు అన్నది నమోదు చేయాలి.

త్రాగునీటి వనరులు, టాయిలెట్ సౌకర్యం, గ్యాస్ కనెక్షన్ వంటి వివరాలు నమోదు చేయాలి.

కుటుంబాల సామాజిక, ఆర్థిక స్థితిగతులు మరియు మౌలిక వసతుల లభ్యతపై సమాచారం సేకరించాలి.

కులం వివరాలు నమోదు చేసేటప్పుడు వారు చెప్పినదే నమోదు చేయాలి; ఎట్టి పరిస్థితుల్లోనూ డాక్యుమెంట్లు అడగరాదు. డ్రాప్‌డౌన్ జాబితాలో లేని కులాలైతే 'ఇతర కులాలు' కింద నమోదు చేయాలి.

**కీలక మార్గదర్శకాలు**

ప్రతి ఇంటికి వెళ్లి పూర్తి వివరాలు సేకరించాలి. ప్రశ్నావళిపై ప్రజలకు స్పష్టతనిచ్చి సమాధానాలు పొందాలి.ప్రభుత్వం నిర్దేశించిన ఫార్మాట్‌లలోనే సమాచారం నమోదు చేయాలి. స్థానిక అధికారులతో సమన్వయం చేసుకుంటూ డేటా సేకరణ జరగాలి.వ్యక్తిగత వివరాల గోప్యతను కాపాడాలి.నిర్ణీత గడువులోపు గణన ప్రక్రియ పూర్తి చేయాలి.

**ప్రత్యేక సూచనలు**

ప్రతి 1000 మంది జనాభాను ఒక యూనిట్‌గా పరిగణించి సుమారు నాలుగు బ్లాకులుగా విభజించి గణన నిర్వహించాలి. చెంచు పెంటలు, దూర ప్రాంత నివాసాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. గ్రామ పరిధి స్పష్టతతో నివాసాల గుర్తింపు జరపాలి. జనాభా, భౌగోళిక విస్తీర్ణాన్ని బట్టి తగిన సంఖ్యలో ఎన్యుమరేటర్లను నియమించాలి.ఏ ఒక్క వ్యక్తి గణనకు దూరం కాకుండా సమగ్రతతో పని చేయాలి.శిక్షణ కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్ & చీఫ్ ప్రిన్సిపల్ సెన్సెస్ ఆఫీసర్ డా. జగన్నాథ్ మజ్జి, డిప్యూటీ డైరెక్టర్ & డిప్యూటీ చీఫ్ ప్రిన్సిపల్ సెన్సెస్ ఆఫీసర్ దిబ్బకర్ బరిహ, జిల్లా ఇన్చార్జి స్టాటిస్టికల్ ఇన్వెస్టిగేటర్ జి. విష్ణుమాధురి, డైరెక్టరేట్ శిక్షకులు మోహన్ రమణ, అమిత్ సింగ్, దీపక్ భరద్వాజ్, డిఆర్‌ఓ రామునాయక్, నంద్యాల, డోన్, ఆత్మకూరు ఆర్డీఓలు, అన్ని మండలాల తహశీల్దార్లు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

# డబ్బులు ఇస్తే ఉద్యోగాలు రావు

**: కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ హెచ్చరిక**

**పోటీ పరీక్షలు, ప్రతిభ ఆధారంగానే నియామకాలు**

**దళారుల మాటలు నమ్మవద్దని యువతకు విజ్ఞప్తి**

**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఫిబ్రవరి 24)** ప్రభుత్వం గానీ ప్రైవేట్ రంగం గానీ ఉద్యోగాలు డబ్బులు ఇచ్చి పొందే వ్యవస్థ లేదని, కేవలం పోటీ పరీక్షలు మరియు ప్రతిభ ఆధారంగానే ఉద్యోగాలు లభిస్తాయని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ, ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి కొందరు మధ్యవర్తులు నిరుద్యోగ యువత నుండి డబ్బులు వసూలు చేసి మోసాలకు పాల్పడుతున్నారనే ఫిర్యాదులు ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో అందుతున్నాయని పేర్కొన్నారు.

ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్, కోర్టులు, స్టాఫ్ నర్స్, ఫీల్డ్ అసిస్టెంట్, సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు, బ్యాంకులు, ఫుడ్ కార్పొరేషన్, విద్యుత్ శాఖ, వ్యవసాయ, రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల్లో జూనియర్ అసిస్టెంట్, కంప్యూటర్ ఆపరేటర్, క్లర్క్ వంటి ఉద్యోగాల పేరుతో దళారులు మోసాలకు పాల్పడుతున్నారని ఆయన తెలిపారు.

అమాయక నిరుద్యోగులను లక్ష్యంగా చేసుకుని మోసాలు జరుగుతున్న ఘటనలపై కేసులు నమోదు అవుతున్నప్పటికీ, ఇంకా కొందరు నమ్మి డబ్బులు చెల్లిస్తూ మోసపోతున్నారని ఎస్పీ ఆందోళన వ్యక్తం చేశారు.ఎవరైనా ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి డబ్బులు అడిగితే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌లో లేదా డయల్ 112 / 100 కు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఉద్యోగాల పేరుతో మోసం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రభుత్వ ఉద్యోగాలు పూర్తిగా పోటీ పరీక్షలు మరియు ప్రతిభ ఆధారంగానే లభిస్తాయని, అలాగే ప్రైవేట్ రంగంలో కూడా అర్హతలు, నైపుణ్యాలు మరియు ఎంపిక విధానాల ప్రకారమే నియామకాలు జరుగుతాయని ఎస్పీ స్పష్టం చేశారు.

ప్రజలకు ఎస్పీ సూచనలు:ఉద్యోగాల పేరుతో ఎవరికి కూడా డబ్బులు చెల్లించవద్దు



అధికారిక నోటిఫికేషన్లనే నమ్మాలిఅనుమానాస్పద కాల్స్, మెసేజ్‌లు వచ్చినప్పుడు వెంటనే పోలీసులకు తెలియజేయాలిప్రతిభపై నమ్మకం ఉంచుకుని కష్టపడి పోటీ పరీక్షలకు సిద్ధం కావాలి

ఉద్యోగాల పేరుతో దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని, డబ్బులు ఇచ్చి నష్టపోవద్దని కర్నూలు జిల్లా యువత, విద్యార్థులు, ప్రజలకు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ విజ్ఞప్తి చేశారు.

# ఫిబ్రవరి 26 నుంచి జనసేన ఉద్యమి సభ్యత్వ నమోదు ప్రారంభం

**కార్యకర్తలు సద్వినియోగం చేసుకోవాలి**


**-రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి**




**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఫిబ్రవరి 24)** జనసేన పార్టీ ఉద్యమి సభ్యత్వ నమోదు ప్రక్రియ ఫిబ్రవరి 26వ తేదీ నుంచి ప్రారంభం కానుందని కర్నూలు పార్లమెంట్ ఉద్యమి సభ్యత్వ పర్యవేక్షకులు, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి తెలిపారు. కర్నూలు జనసేన పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయనతో పాటు ఉమ్మడి కర్నూలు జిల్లా కోఆర్డినేటర్ చింత సురేష్ బాబు మాట్లాడారు.వారు మాట్లాడుతూ, ఉమ్మడి కర్నూలు జిల్లా వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గానికి 70 నుంచి 100 మంది 'సాధిక్'లను ఎంపిక చేసినట్లు తెలిపారు. వీరు ప్రతి కార్యకర్తను జనసేన ఉద్యమి సభ్యత్వంలో నమోదు చేయిస్తారని చెప్పారు. ప్రతి జనసేన కార్యకర్త ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. సభ్యత్వ నమోదు ప్రక్రియ ఫిబ్రవరి 26 నుంచి మార్చి 10 వరకు కొనసాగుతుందని వెల్లడించారు.జనసేన ఉద్యమి సభ్యత్వం పొందిన కార్యకర్తకు ప్రమాదవశాత్తు గాయమైతే రూ.50 వేల వరకు ఆసుపత్రి ఖర్చులు, ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.5 లక్షల వరకు బీమా వర్తిస్తుందని తెలిపారు. ఇప్పటివరకు రాష్ట్రంలో ప్రమాదవశాత్తు మరణించిన వందలాది జనసైనికులకు రూ.5 లక్షల చెక్కును పవన్ కళ్యాణ్ అందజేశారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కర్నూలు పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జులు, సమన్వయకర్తలు షేక్ హర్షద్, అకెపోగు రాంబాబు, జవాజి రేఖ, మల్లప్ప, లక్ష్మన్న, సీజీ రాజశేఖర్, ప్రభుత్వంలో వివిధ హోదాల్లో ఉన్న డైరెక్టర్లు పి.బి.వి. సుబ్బయ్య, ఉదయ్ కుమార్, జనసేన ఐటి కోఆర్డినేటర్ లక్ష్మీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సిఐ,ఎస్ఐ లను సన్మానించిన ఎమ్మార్పీఎస్ ఎండిపీఎస్ నాయకులు





**చౌడేపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 24 రిపబ్లిక్ న్యూస్** నూతనంగా బాధ్యతలు చేపట్టిన పుంగనూరు రూరల్ సీఐ సాయి ప్రసాద్ లను, అదేవిధంగా ఎస్సై చిన్న రెడ్డప్ప ఎమ్మార్పీఎస్ ఎండిపిఎస్ నాయకులు ఘనంగా సన్మానించారు. స్థానిక పోలీస్ స్టేషన్లో వారిని దుష్యాల వాలతో ఘనంగా సన్మానించి పుష్పగుచ్చాల అందించారు. ఈ కార్యక్రమంలో ఎం.డి.పి.ఎస్ పుంగనూరు నియోజకవర్గ అధ్యక్షుడు వెంకటరమణ, ఉపాధ్యక్షుడు బాజీగం హరిబాబు, చౌడేపల్లి మండల అధ్యక్షుడు అంజప్ప, ఉపాధ్యక్షుడు హరిబాబు, సలహాదారులు లోకేష్, గంగులప్ప ,ఎమ్మార్పీఎస్ నాయకులు గోవిందు, సుబ్రమణ్యం, శ్రీనివాసులు, ధనుంజయ, మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

## శాంతిరాం ఇంజనీరింగ్ కళాశాలలో రక్తదాన శిబిరం




**పాణ్యం, ప్రతినిధి ఫిబ్రవరి,24,(ప్రజా రిపబ్లిక్ న్యూస్).** స్థానిక శాంతిరాం ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ మరియు శాంతిరాం మెడికల్ కాలేజ్ అండ్ జనరల్ హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వి సుబ్రహ్మణ్యం తెలిపారు. రక్తదానం మహాదానం. ఒక్క యూనిట్ రక్తం ముగ్గురి ప్రాణాలను కాపాడగలదు. విద్యార్థులు ఇలాంటి సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం గర్వకారణం అని అన్నారు. ఈ శిబిరం ద్వారా సమాజంలో రక్తదానంపై అవగాహన పెంపొందించడమే కాక, అత్యవసర పరిస్థితుల్లో అవసరమైన రక్తాన్ని అందించేందుకు సహాయపడుతుందని, రక్తదానం చేయడం వల్ల ఇతరుల ప్రాణాలను కాపాడటంతో పాటు, దాతల ఆరోగ్యానికి కూడా మేలు జరుగుతుందన్నారు. హృదయ సంబంధిత వ్యాధులను నియంత్రించడానికి రక్తదానము ఎంతో అవసరమని, యువతలో మానవతా విలువలు పెరుగుతాయని తెలియజేశారు. ప్రస్తుత దినాలలో కిడ్నీ డయాలసిస్, యాక్సిడెంట్స్ మరియు ఇతరత్రా వ్యాధుల ద్వారా బాధపడుతున్న వారికి మా కళాశాల తరపున రక్తదానం చేస్తున్నామని తెలిపారు.రక్తదానం చేయడానికి ముందుగా వైద్య బృందం ప్రతి దాతకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, తగిన జాగ్రత్తలతో రక్త సేకరణ చేపట్టింది. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ నాగరాజు, మెడికల్ ఆఫీసర్ డా. జానకి, బ్లడ్ బ్యాంక్ ఇంచార్జ్ సురేష్, వైద్య సిబ్బంది మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# రెండో రోజు అంగన్వాడి వర్కర్ల నిరాహార దీక్ష




**గుత్తి ఫిబ్రవరి 24 (రిపబ్లిక్ న్యూస్)** గుత్తి అంగన్వాడి వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని సిఐటి యు ఆధ్వర్యంలో నిరాహార దీక్షలకు రాష్ట్ర కమిటీ పిలుపు లో భాగంగా రెండవ రోజు గుత్తి పట్టణం ఐసిడిఎస్ కార్యాలయం ఎదురుగా నిరాహార దీక్షలు సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఆర్ వి నాయుడు సిఐటియు మండల కార్యదర్శి నిర్మల మాట్లాడుతూ అంగన్వాడీ వర్కర్ల సమస్యలు పరిష్కారం కోసం జరిగే రిలే దీక్షలకు మద్దతు ఇస్తూ మాట్లాడడం జరిగింది ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్వి నాయుడు మాట్లాడుతూ అంగన్వాడీ వర్కర్లకు అండ్ హెల్పర్లకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని వారి డిమాండ్లు పరిష్కారం అయ్యేవరకు పోరాటాలకు సంపూర్ణ మద్దతు ఇస్తామని తెలియజేశారు ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీ వర్కర్ల సమస్యలు పరిష్కరించకపోతే చలో విజయవాడ కార్యక్రమానికి అందరూ కదిలి రావాలని తెలిపారు గత ప్రభుత్వంలో అంగన్వాడీ వర్కర్లు 42 రోజులపాటు సమ్మె నిర్వహిస్తున్నప్పుడు తెలుగుదేశం ప్రభుత్వం మేము వస్తే మీ సమస్యలు పరిష్కరిస్తామని సమ్మె టెంట్ల దగ్గర హామీలు ఇవ్వడం జరిగింది అన్నారు మరి ఇప్పుడు ఎందుకు అంగన్వాడి వర్కర్ల సమస్యలు పరిష్కరించలేకపోతున్నారు వారి డిమాండ్లు నెరవేర్చలేక పోతున్నారో ప్రభుత్వమే సమాధానం ఇవ్వాలని తెలిపారు ఇప్పటికైనా అంగన్వాడీ వర్కర్ల సమస్యల పరిష్కరించకపోతే రాబోవు దినాల్లో ఉద్యమాలు పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సిఐటియు మండల కార్యదర్శి వి నిర్మల మహిళా సంఘం మండల కార్యదర్శి రేణుక వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు చందు ఉపాధ్యక్షురాలు ఓనర్ అమ్మ ఊర్మిళ హమాలీ సంఘం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు అంగన్వాడీ వర్కర్ల సంఘం కోశాధికారి కళ్యాణి ప్రాజెక్ట్ లీడర్ రేష్మ సెక్టర్ లీడర్లు అరుణ లలిత పార్వతీ శోభ నాగరత్న తదితరులు పాల్గొనడం జరిగింది

# దారి దోపిడీ కేసు ఛేదన బంగారుపేట వాసి అరెస్ట్

**దొంగిలించిన బైక్, స్మార్ట్‌ఫోన్ స్వాధీనం కర్నూల్ నాల్గవ పట్టణ సీఐ విక్రమసింహ**



**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఫిబ్రవరి 24)** దారి దోపిడీ కేసును కర్నూల్ నాల్గవ పట్టణ పోలీసులు ఛేదించి నిందితుడిని అరెస్ట్ చేశారు. ఈ మేరకు సీఐ విక్రమసింహ తెలిపారు.ఈ నెల 7వ తేదీన కర్నూల్ 1 టౌన్ పరిధిలోని గడ్డ స్ట్రీట్‌కు చెందిన షైక్ ఖలీల్ బాషా తన కార్పెంటర్ షాపు (సంపత్ నగర్, కర్నూల్ 4వ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధి)లో పని ముగించుకుని రాత్రి ఇంటికి వెళ్తుండగా ఘటన చోటుచేసుకుంది. ఆయన తన హీరో హెచ్‌ఎఫ్ డీలక్స్ (ఏపీ21ఏయూ 6496)పై ఐరా హాస్పిటల్ నుంచి పాత ఈద్గా వైపు వెళ్తున్న సమయంలో ఒక గుర్తుతెలియని వ్యక్తి బైక్‌కు అడ్డుగా వచ్చి డబ్బులు అడిగాడు. ఇవ్వకపోవడంతో బాధితుడిపై దాడి చేసి, అతని వద్ద ఉన్న రియల్‌మీ స్మార్ట్‌ఫోన్ మరియు మోటార్‌సైకిల్‌ను దోచుకుని పరారయ్యాడు.బాధితుడి ఫిర్యాదు మేరకు 4వ పట్టణ పోలీస్ స్టేషన్‌లో దోపిడీ కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. విచారణలో భాగంగా దొంగిలించిన మోటార్‌సైకిల్ ఆచూకీని కనుగొని, బంగారుపేటకు చెందిన నిందితుడు గిడ్డయ్యను కోడుమూరు రోడ్డులోని రిలయన్స్ మార్ట్ సమీపంలో సోమవారం మధ్యాహ్నం అరెస్ట్ చేశారు.నిందితుడి వద్ద నుంచి దొంగిలించిన మోటార్‌సైకిల్ మరియు స్మార్ట్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకుని, అతన్ని రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

# పాములపాడు ఆర్.ఎం.పి. వైద్యులు రాజు కుమార్తె ఎం.మమత(ఎంబీబీఎస్), కుమారుడు ఎం.రాజేష్(బిహెచ్‌ఎంఎస్ & సీసీఎం)లు డాక్టర్లు




**పాములపాడు ఫిబ్రవరి 24 రిపబ్లిక్ న్యూస్:-** మండల కేంద్రమైన పాములపాడు మమత క్లినిక్ ఆర్ఎంపీ వైద్యులు-మద్దూరు.రాజు, మద్దూరు రాధమ్మల కుమార్తె ఎం.మమత(ఎంబీబీఎస్), కుమారుడు ఎం.రాజేష్(బిహెచ్ ఎంఎస్ & సిసీఎం) లు డాక్టర్లుగా పట్టాలు పొందడం జరిగింది.ఈ సందర్భంగా మమత క్లినిక్ వైద్యులు ఎం.రాజు మాట్లాడుతూ కుమార్తె ఎం.మమత ను నంద్యాల శాంతిరాం హాస్పిటల్ లో ఎంబీబీఎస్ కోర్సు పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు. అదేవిధంగా నా కుమారుడు ఎం.రాజేష్ బెంగళూరులోని, భగవాన్ బుద్ధ హోమియోపతి కళాశాలలో బిహెచ్‌ఎంఎస్ కోర్సును, మరియు కర్నూలులోని, అమీలియా హాస్పిటల్లో (సిసిఎం) క్రిటికల్ కేర్ మెడిసిన్ కోర్సులను పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు. నా కుమార్తె, కుమారుడు లను నూతన డాక్టర్లుగా ప్రజలకు సేవ చేయడానికి మీ ముందుకు పంపిస్తున్నానని, వారిని మీరందరూ ఆదరించాలని పేరుపేరునా అందర్నీ కోరారు. కష్టపడి చదువుకొని నూతన డాక్టర్లుగా పట్టాలు పొందిన మద్దూరు మమత, మద్దూరు రాజేష్ లకు అధికారులు, ప్రజా ప్రతినిధులు, వైద్యులు, సామాజికవేత్తలు, సోషల్ మీడియా ప్రతినిధులు, సమాజసేవకులు శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు.

# రాజంపేట ఎంపీకి అరుదైన గౌరవం..

### ఇండియా బాల్టిక్స్ పార్లమెంటరీ ఫ్రెండ్షిప్ గ్రూప్ అధ్యక్షుడిగా - పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి

### పెద్ద సంఖ్యలో రాజకీయ నేతలు గ్రూపుల్లో భాగస్వామ్యమే.. కేంద్ర మంత్రి ఓం బిర్లా

**అన్నమయ్య జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 24 - (రిపబ్లిక్ న్యూస్) -**
మదనపల్లి :- ఫ్రెండ్షిప్ గ్రూపులలో ఇటీవలి బడ్జెట్ సమావేశంలో లోక్‌సభ నుండి సస్పెండ్ చేయబడిన వారితో సహా వివిధ ప్రతిపక్ష సభ్యులు ఉన్నారు. ప్రపంచవ్యాప్తంగా భారతదేశ పార్లమెంటరీ నిశ్చితార్థాన్ని మరింతగా పెంచే లక్ష్యంతో, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా 60 కి పైగా దేశాలతో అంతర్ - పార్లమెంటరీ సహకారం మరియు శాసన సంభాషణలను బలోపేతం చేసే లక్ష్యంతో 'పార్లమెంటరీ ఫ్రెండ్‌షిప్ గ్రూపుల'ను ఏర్పాటు చేశారు. పెద్ద సంఖ్యలో రాజకీయ నేతలు గ్రూపుల్లో భాగమే. రవిశంకర్ ప్రసాద్, ఎం. తంబిదురై, పి. చిదంబరం, రామ్ గోపాల్ యాదవ్, టిఆర్ బాలు, కకోలి ఘోష్ దస్తిదార్, గౌరవ్ గొగోయ్, కనిమొళి కరుణానిధి, మనీష్ తివారీ, డెరెక్ ఓబ్రెయిన్, అభిషేక్ బెనర్జీ, అసదుద్దీన్, కె రాజీవ్ ఒవైసీ, అసదుద్దీన్ ఒవైసీతో సహా సీనియర్ రాజకీయ నాయకులు రూడీ, సుప్రియా సూలే, సంజయ్ సింగ్, బైజయంత్ పాండా, శశి థరూర్, నిషికాంత్ దూబే, అనురాగ్ సింగ్ ఠాకూర్, భర్తృహరి మహతాబ్, డి. పురందేశ్వరి, హేమ మాలిని, బిప్లబ్ కుమార్ దేబ్, సుధాంశు త్రివేది, జగదాంబికా పాల్, సస్మిత్ పత్రా, శ్రీనాథ్, పి. వి మిధున్ రెడ్డి, ప్రఫుల్ పటేల్ ఆయా గ్రూపులకు నేతృత్వం వహిస్తారు. మరియు ఇతరులు ఈ బృందాలకు నాయకత్వం వహిస్తారు. ఇండియా - బాల్టిక్స్ పార్లమెంటరీ ఫ్రెండ్ షిప్ గ్రూప్ అధ్యక్షుడిగా వైయస్ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువనేత, లోక్ సభ ప్యానల్ స్పీకర్, రాజంపేట పార్లమెంటరీ సభ్యులు పెద్దిరెడ్డి వెంకట



మిథున్ రెడ్డి నామినేట్ అయ్యారు. వీరందరికీ అధ్యక్షుడిగా పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి వ్యవహరిస్తారని లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా ప్రకటన జారీ చేశారు. 18 వ లోక్ సభలో ఇండియా - బాల్టిక్స్ పార్లమెంటరీ ఫ్రెండ్షిప్ గ్రూప్ అధ్యక్షుడిగా పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి వ్యవహరించనున్నారు. మొదటి దశలో శ్రీలంక, జర్మనీ, న్యూజిలాండ్, స్విట్జర్లాండ్, దక్షిణాఫ్రికా, భూటాన్, సౌదీ అరేబియా, ఇజ్రాయెల్, మాల్దీవులు, అమెరికా, రష్యా, యూరోపియన్ పార్లమెంట్ సభ్యులు, దక్షిణ కొరియా, నేపాల్, యుకె, ఫ్రాన్స్, జపాన్, ఇటలీ, ఆస్ట్రేలియా, గ్రీస్, సింగపూర్, బ్రెజిల్, వియత్నాం, మెక్సికో, ఇరాన్ మరియు యుఎఇ వంటి దేశాలతో చర్చలు జరుగుతాయి. త్వరలో మరిన్ని దేశాలకు నెట్‌వర్క్‌ను విస్తరించడానికి ప్రణాళికలు సిద్ధం అవుతున్నాయి. ఈ బృందాలు చట్టసభ సభ్యుల మధ్య ప్రత్యక్ష సంభాషణ, చట్టసభ అనుభవాలను పంచుకోవడం, ఉత్తమ పద్ధతుల మార్పిడి మరియు వాణిజ్యం, సాంకేతికత, సామాజిక విధానాలు, సంస్కృతి మరియు ప్రజాస్వామ్య సమాజాలు ఎదుర్కొంటున్న ప్రపంచ సవాళ్లను పంచుకోవడంపై చర్చలు జరపడం లక్ష్యంగా పెట్టుకున్నాయి. ఈ చొరవ క్రమం తప్పకుండా పరస్పర చర్యలు, అధ్యయన సందర్శనలు మరియు ఉమ్మడి చర్చల ద్వారా విశ్వాసాన్ని పెంపొందించడం, పరస్పర అవగాహనను పెంపొందించడం మరియు ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. జాతీయ భద్రత మరియు ప్రయోజనాలపై భారతదేశం యొక్క ఏకీకృత దృక్పథాన్ని ప్రదర్శించడానికి విదేశాలకు చెందిన వివిధ పార్టీల ప్రతినిధులను పంపిన ఆపరేషన్ సిందూర్ తర్వాత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చేపట్టిన బహుళ-పార్టీ భాగస్వామ్యంపై ఈ నిర్మాణం రూపొందించబడింది. ఆ ప్రయత్నం పక్షపాత విభజనలను అధిగమించి, కీలకమైన విషయాలపై ఒకే గొంతులో మాట్లాడే భారతదేశ సామర్థ్యాన్ని హైలైట్ చేసింది. ఈ బృందాలు వాణిజ్యం, సాంకేతికత, సంస్కృతి మరియు భాగస్వామ్య ప్రపంచ సవాళ్లపై క్రమం తప్పకుండా సంభాషణ, శాసన పద్ధతుల మార్పిడి మరియు సహకారాన్ని సులభతరం చేస్తాయని భావిస్తున్నారు.
ఆపరేషన్ సిందూర్ తర్వాత కేంద్రం చేపట్టిన ఔట్రీచ్‌ను ఈ చొరవ మరింత బలోపేతం చేయడానికి ప్రయత్నిస్తోంది. దీనిలో జాతీయ ప్రయోజనాల అంశాలపై విదేశాలలో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించే బహుళ - పార్టీ ప్రతినిధులు ఏకీకృత పద్ధతిలో పాల్గొన్నారు..

# విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి రానున్న వైయస్ జగన్

### - నందిపల్లెలోని నూతన నందీశ్వరాలయం లో కనీవిని ఎరుగని రీతిలో మహోత్సవం..

### - ప్రత్యేక పూజ, హోమాది కార్యక్రమాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న - గడికోట శ్రీకాంత్ రెడ్డి



**అన్నమయ్య జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 24 - (రిపబ్లిక్ న్యూస్) -**
వేంపల్లె మండల కేంద్రమైన నందిపల్లె గ్రామ సమీపంలో నూతనంగా నిర్మించిన నందీశ్వరాలయంలో మంగళవారం భక్తిశ్రద్ధలతో నియమ నిష్ఠలతో గ్రామ ప్రజల సమూహంలో వేద పండితుల మంత్రోచ్చారణ మధ్య వివిధ పూజ కార్యక్రమాల నడుమ అత్యంత వైభవంగా జరిగింది. స్వామి వారు వివిధ పుష్పాలంకారాలతో భక్తులను కనువిందు చేశారు. పెద్ద ఎత్తున గ్రామస్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయంలో వేద పండితులచే వైభవంగా ప్రత్యేక పూజా, హోమాది కార్యక్రమాలు మంగళహారతి, పూర్ణాహుతి కార్యక్రమాలు జరిగాయి. ఈ ఆధ్యాత్మిక వేడుకల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన గడికోట శ్రీకాంత్ రెడ్డి ఆలయ ధర్మకర్త, వైసీపీ శ్రేణుల ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా పాల్గొని వివిధ పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆలయం వద్దకు విచ్చేసిన వీరిని ఆలయ మర్యాదలతో పూర్ణ కుంభాలతో స్వాగతం పలికారు. స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ధర్మకర్తలు శ్రీకాంత్ రెడ్డి కి దుశ్శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ఆర్ఐ మారం శ్రీకాంత్ రెడ్డి అత్యంత భక్తిశ్రద్ధలతో, అద్భుతమైన శిల్పకళా నైపుణ్యంతో ఈ ఆలయాన్ని నిర్మించారని ప్రశంసించారు. గ్రామ పరిసర ప్రాంతాల భక్తులకు ఇది ఆధ్యాత్మిక కేంద్రంగా మారుతుందని తెలిపారు. ఈ నెల 25వ తారీకున బుధవారం ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరగబోతున్నాయని ఈ మహోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యఅతిథిగా రాబోతున్నారని ఆయన చేతుల మీదుగా విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం ప్రారంభించబోతున్నామని గడికోట శ్రీకాంత్ రెడ్డి తెలిపారు..

# జిల్లా కేంద్రాభివృద్ధికి తన వంతు సహకారంగా రూ. 10 లక్షలు విరాళం..

### మదనపల్లిని జిల్లాగా చూడాలని ప్రజల ఆకాంక్ష..



**అన్నమయ్య జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 24 - (రిపబ్లిక్ న్యూస్) -**
మదనపల్లి :- జిల్లా కేంద్రమైన మదనపల్లె పట్టణ పరిధిలోని పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న పట్టణాభివృద్ధి పనులకు గాను ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి టి. కృష్ణప్ప నాయుడు (టీకేఎన్) రూ.10లక్షల విరాళం అందజేశాడు. మంగళవారం పోలీస్ కార్యాలయంలో అన్నమయ్య జిల్లా ఏఎస్పీ (పరిపాలన) వెంకటాద్రికి చెక్కును అందించాడు. స్థానిక డీఎస్పీ కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ వెంకటాద్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. అన్నమయ్యజిల్లా కేంద్రంగా మదనపల్లి ఏర్పాటయ్యాక పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై చర్చించారు. ఈ సందర్భంగా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో చేస్తున్న నిర్మాణాలు, అభివృద్ధి పనులకు తనవంతు సహకారంగా కృష్ణప్ప నాయుడు అక్కడికక్కడే రూ.10లక్షల చెక్కును, టూ టౌన్ సీఐ మహమ్మద్ రఫీ, సీఐ మోహన్ సమక్షంలో అడిషనల్ ఎస్పీ వెంకటాద్రికి అందజేశారు. స్నేహపూర్వకంగా తమను రియల్ ఎస్టేట్ నాయుడు కలిశారని జిల్లా కేంద్రం అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని మాటిచ్చి అక్కడికక్కడే చెక్కు రూపంలో అందించిన కృష్ణప్ప నాయుడును అడిషనల్ ఎస్పీ వెంకటాద్రి అభినందించారు. ఈ సందర్భంగా టీకేఎన్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా కేంద్రంగా మదనపల్లిను ఏర్పాటు చేసినందుకు కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. మదనపల్లి ని జిల్లాగా చూడాలన్న ప్రజల ఆకాంక్ష నెరవేరిందని ప్రజల కోరిక మేరకు జిల్లా కేంద్రంగా చేసిన కూటమి ప్రభుత్వ పెద్దలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జిల్లా కేంద్రంలో ప్రభుత్వశాఖల కార్యాలయాలు, ట్రాఫిక్ నియంత్రణ కోసం, రోడ్లు వెడల్పు, శాంతి భద్రతల కోసం అవసరమైన సీసీ కెమెరాలు, డ్రోన్ కెమెరాలు,ఇతర అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్న నేపథ్యంలో సామాజిక బాధ్యతతో తనవంతు ఆర్థిక సహాయం అందించినట్లు టీకేఎన్ తెలిపారు..

# మైనర్ బాలిక ఎస్కేప్ వ్యవహారం సమాప్తం..

### తనంతకు తానే వెళ్ళా.. -తల్లిదండ్రుల వద్దకు వెళ్లడానికి ఇష్టపడని మైనర్ బాలిక..



**అన్నమయ్య జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 24 - (రిపబ్లిక్ న్యూస్) -**
మదనపల్లి :- ములకలచెరువు మండల కేంద్రానికి చెందిన మైనర్ బాలిక ఎస్కేప్ వ్యవహారం ఎట్టకేలకు ఆచూకీ లభించింది. ఆ మైనర్ బాలిక తల్లిదండ్రుల వద్దకు వెళ్లడానికి ఇష్టపడలేదు. దీంతో పోలీసులు ఆ బాలికను ములకలచెరువు పోలీసులు తిరుపతి లోని చైల్డ్ వెల్ఫేర్ సెంటర్ అధికారులకు అప్పగించారు. ఈనెల 19న మైనర్ బాలిక కనిపించకుండా పోయిందని వివాహమై ఇద్దరు పిల్లలున్న పి. హరినాథ్ అనే వ్యక్తితో తమ కుమార్తె అదృశ్యమైందని తల్లిదండ్రులు ములకలచెరువు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఆ బాలికను వెతికే పనిలో నిమగ్నమయ్యారు. ఆ మైనర్ బాలిక తల్లిదండ్రులు ప్రెస్ మీట్ పెట్టి మీడియా సాక్షిగా లబోదిబోమన్నారు. ఆ మైనర్ బాలిక వ్యవహారం రాష్ట్రవ్యాప్తంగా కుదిపేసింది. సోషల్ మీడియా మాధ్యమాలలో మరియు వివిధ పత్రిక, ప్రముఖమైన ఎలక్ట్రానిక్ మీడియా చానల్లో విపరీతంగా ట్రోల్ అయ్యాయి. పోలీసులకు విపరీతంగా ఒత్తిడి పెరిగింది. ఎట్టకేలకు ఆ మైనర్ బాలిక ఆచూకీ లభ్యమైంది. బెంగళూరులోని ఇస్కాన్ టెంపుల్ వద్ద ఆ మైనర్ బాలిక ఆచూకీని పోలీసులు గుర్తించారు. ఆ మైనర్ బాలికను సోమవారం రాత్రి మదనపల్లిలోని డీఎస్పీ కార్యాలయానికి తీసుకొచ్చారు. ఆ మైనర్ బాలికకు పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చారు. డీఎస్పీకి ఆ బాలిక వివరిస్తూ తనకు తల్లిదండ్రులు ఇష్టం లేని వివాహం చేస్తున్నారని అది నచ్చక తనే ఇష్టపూర్వకంగా వెళ్లానని ఇందులో ఎవరి ప్రమేయం లేదని తల్లితండ్రుల వద్దకు వెళ్లనని ఖరాఖండిగా చెప్పింది. దీంతో దిక్కుతోచని స్థితిలో పడ్డ పోలీసులు తిరుపతిలోని చైల్డ్ వెల్ఫేర్ సెంటర్ అధికారులకు అప్పగించారు. మైనర్ తీరాక ఆ బాలిక ఎటువంటి నిర్ణయం తీసుకుంటుందో ఎవరి వైపు మొగ్గు చూపుతోందో వేచి చూడాలి.

# డేగుల హల్ గ్రామంలో వజ్రప్రహార్





**చిప్పగిరి, ఫిబ్రవరి, 24,( రిపబ్లిక్ న్యూస్)** చిప్పగిరి మండలం డేగుల హల్ గ్రామము నందు మంగళవారం వజ్రప్రహర్ కార్యక్రమం ఎస్సై సివి నరసింహులు నిర్వహించారు, గ్రామంలోని పాడుబడిన ఇల్లు మరియు మిర్చి గార్డెన్ తనిఖీ చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది మురళీకృష్ణ,సుబ్రహ్మణ్యం ,మహబూబ్ బాషా ,శంకర్ ,తదితరులు పాల్గొన్నారు.

# కల చెదిరింది..

### ఆశయాన్ని చేరుకోవాలన్న విద్యార్థిని ఆశలు బుగ్గిపాలు..

### - అర్ధాంతంగా తనువు చాలించిన విద్యార్థిని..

### - విద్యార్థిని మృతిపై పుంగనూరు శాసన సభ్యులు ఆరా..

### - అన్నిటికీ చావే పరిష్కారం కాదు.. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి




**ఏపీ బ్యూరో, ఫిబ్రవరి 24 - (రిపబ్లిక్ న్యూస్) -**
**మదనపల్లి :-** అన్నమయ్య జిల్లాలోని మంగళం గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. రాష్ట్రంలోనే వివాదాలకు కేంద్ర బిందువుగా మారిన ప్రముఖ మోహన్ బాబు యూనివర్సిటీలో బీటెక్ డేటా సైన్స్ ఫైనల్ ఇయర్ చదువుతున్న భువన (25) అనే విద్యార్థిని అనుమానాస్పద స్థితిలో బలవన్మరణానికి పాల్పడటం స్థానికంగా కలకలం రేపింది. స్థానికంగా ఉన్న సాయితేజ ప్రైవేట్ లేడీస్ హాస్టల్‌లో భువన ఉంటోంది. సోమవారం రాత్రి తన గదిలో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. మంగళవారం ఉదయం తోటి విద్యార్థినులు ఈ విషయాన్ని గమనించి హాస్టల్ యాజమాన్యానికి సమాచారం అందించడంతో ఈ దారుణం వెలుగులోకి వచ్చింది. ఈ ఘటనలో హాస్టల్ యాజమాన్యం వ్యవహరించిన తీరుపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. భువన మృతి చెందిన విషయాన్ని యాజమాన్యం తమకు చాలా ఆలస్యంగా తెలిపిందని మృతురాలి తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. తాము హాస్టల్‌కు చేరుకుని ఆందోళన వ్యక్తం చేసిన తర్వాతే యాజమాన్యం పోలీసులకు సమాచారం అందించిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చదువులో చురుగ్గా ఉండే భువన ఆత్మహత్య చేసుకునేంత బలహీనరాలు కాదని ఆమె మృతి వెనుక ఏవైనా ఇతర కారణాలు ఉన్నాయా అనే కోణంలో సమగ్ర విచారణ జరిపించాలని కుటుంబ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం తిరుపతిలోని రుయా తరలించారు. అన్నమయ్య జిల్లా పుంగనూరు మండల కేంద్రమైన మంగళం గ్రామ పంచాయతీకి చెందిన రైతు సురేందర్ రెడ్డి, జానకి దంపతుల కుమార్తె అయిన భువన, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ కావాలన్న ఆశతో డేటా సైన్స్ కోర్సు చేస్తోంది. మరికొద్ది రోజుల్లో చదువు పూర్తి కావాల్సి ఉండగా ఇలా విగతజీవిగా మారడం ఆ కుటుంబంలో తీరని విషాదాన్ని నింపింది. చదువుల ఒత్తిడి లేక మరేదైనా వ్యక్తిగత కారణాలు ఉన్నాయా అనే కోణంలో పోలీసులు హాస్టల్ సిబ్బందిని, స్నేహితులను విచారిస్తున్నారు. అయితే, క్యాంపస్ ప్లేస్‌మెంట్‌లో రూ.17 లక్షల ప్యాకేజీతో ఇన్ఫోసిస్ లో ఉద్యోగం కూడా సాధించింది. అంతా బాగానే ఉందనుకున్న సమయంలో ఒక్కసారిగా ఆమె జీవితం ఆగిపోయింది. అయితే ఆ విద్యార్థిని క్యాంపస్ ప్లేస్‌మెంట్‌లో రూ.17 లక్షల ప్యాకేజీతో ఇన్ఫోసిస్ లో ఉద్యోగం కూడా సాధించింది. అంతా బాగానే ఉందనుకున్న సమయంలో ఒక్కసారిగా ఆమె జీవితం ఆగిపోయింది. ఎవరు ఊహించని విధంగా గత రాత్రి యూనివర్సిటీ సమీపంలోని ప్రైవేట్ హాస్టల్ గదిలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకోవడం కుటుంబాన్ని, స్నేహితులను షాక్‌కు గురి చేసింది. ఆశలు, ఆశయాలు నిండిన ఆ యువతి నిన్న చివరి సారిగా తల్లిదండ్రులకు ఫోన్ చేసి "మన సమస్యలు తీరిపోతాయి" అని చెప్పింది. ఇక ఆ మాటలే ఇప్పుడు భువన తల్లిదండ్రుల హృదయాలను ముక్కలు చేస్తున్నాయి. రుయా మార్చురీ దగ్గర "మా అమ్మాయి ఎందుకిలా చేసిందో అర్థం కావడం లేదంటూ కన్నీటి పర్యంతం అవుతున్నారు. విద్యార్థిని మృతిపై నిజాలు నిగ్గు తేల్చాలంటూ రుయా ఆసుపత్రి వద్ద విద్యార్థి సంఘాలు ఆందోళనకు దిగాయి. ఇక గ్రామ సర్పంచ్ అక్కిసాని విశ్వేశ్వర్ రెడ్డి, మండల వైసీపీ శ్రేణుల నుండి విద్యార్థినీ భువన మృతిపై పుంగనూరు శాసనసభ్యులు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఉమ్మడి జిల్లాల రీజనల్ కో ఆర్డినేటర్, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి విచారం వ్యక్తం చేశారు. జరిగిన ఘటనపై ఆరా తీశారు. మంచి విద్యావంతురాలు అవ్వాలనుకున్న భువన చిన్న వయసులోనే అర్ధాంతరంగా తల్లిదండ్రులను వదిలి వెళ్ళిపోవడం బాధాకరమని ఏదేమైనా జీవితం పై ఒత్తిడి ఉంటే పరిష్కార మార్గాలు వెతుక్కోవాలని ఇలా అర్ధాంతరంగా ప్రాణాలను వదిలి వెళ్లడం తల్లితండ్రులను బాధలో నెట్టడం మంచి నిర్ణయం కాదని సరైన నిర్ణయం తీసుకుని తల్లిదండ్రులకు జరిగిందేదైనా ఉంటే తల్లిదండ్రులకు వివరించాలని అంతేకానీ చావడం పరిష్కారం కాదని యువతకు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి హితువు పలికారు..

# చౌరస్తా బైపాస్ విస్తరణ వేగవంతం

### ఆర్టీసీ బస్సుల రాకపోకలకు సౌలభ్యం కోసం చర్యలు :కమిషనర్ పి. విశ్వనాథ్








**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఫిబ్రవరి 24)**
నగరంలోని చౌరస్తా బైపాస్ రహదారి విస్తరణ పనులను వేగవంతం చేసి ఆర్టీసీ బస్సుల రాకపోకలకు సౌలభ్యం కల్పించేందుకు చర్యలు చేపడుతున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ తెలిపారు. బళ్ళారి చౌరస్తా బైపాస్ వద్ద మలుపు ప్రాంతంలో ఉన్న మరో రెండు షాపులను తొలగించి రహదారి విస్తరణ పనులు చేపట్టనున్నట్లు వెల్లడించారు.మంగళవారం ఆయన సంబంధిత ప్రాంతాన్ని ప్రత్యక్షంగా పరిశీలించి అధికారులకు దిశానిర్దేశం చేశారు. పోలీస్ శాఖ అనుమతులు పొందిన అనంతరం తొలగింపు చర్యలు చేపట్టి రహదారి పనులను త్వరితగతిన పూర్తి చేయనున్నట్లు స్పష్టం చేశారు.
ఈ సందర్భంగా మాట్లాడుతూ, నూతనంగా నిర్మించిన బైపాస్ వద్ద ఆర్టీసీ బస్సులు సులభంగా తిరుగుటకు మలుపు ప్రాంతంలో అడ్డంకులుగా ఉన్న నిర్మాణాలను తొలగించడం అవసరమని తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా, ట్రాఫిక్ సాఫీగా సాగేందుకు ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.
అదేవిధంగా మద్దూర్ నగర్ కారికతీయ పాఠశాల వెనుకనున్న మున్సిపల్ విద్యానవనం (పింగళి సూరన తెలుగు తోట)ను ఆయన పరిశీలించారు. పార్కు అభివృద్ధి భాగంగా నడకబాట ఏర్పాటు, జిమ్ పరికరాల స్థాపన వంటి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఎస్ఈ రమణమూర్తి, ఇంచార్జీ సిటీ ప్లానర్ వై. వెంకటరమణ, ఎంఈ మనోహర్ రెడ్డి, డిఈఈ పవన్ కుమార్ రెడ్డి, బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్ దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

## చిప్పగిరి లో స్వచ్ఛ రథం
## వ్యర్థాలు ఇవ్వండి -నిత్యవసరాలు తీసుకోండి



**చిప్పగిరి, ఫిబ్రవరి, 24,( రిపబ్లిక్ న్యూస్)** స్థానిక ఎంపీడీవో ఆఫీస్ నందు ఎంపీడీవో అల్లా బకాస్ ఆధ్వర్యంలో స్వచ్ఛ రథం కు మంగళవారం పచ్చ జెండా ఊపారు, ఎంపీడీవో అల్లా బకాస్ మాట్లాడుతూ వ్యర్థాలు ఇవ్వండి నిత్యావసరాలు తీసుకోండి అని చిప్పగిరి మండలంలో ప్రతి గ్రామంలో ప్రజలు తమ ఇళ్లలోని పాత సామాగ్రి లేదా వ్యర్థాలను ఈ స్వచ్ఛ రథం కు అందజేస్తే వాటికి బదులుగా నిత్యవసర వస్తువులు ఇస్తారని, రోజుకు 200 కేజీలు చెత్త సేకరణ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ప్రతి గ్రామానికి రెండు రోజులు ముందే గ్రామంలో స్వచ్ఛ రథం వస్తుందని తెలుపు తామని, ఈ నెల 28వ తేదీ నుండి అమలులోకి వస్తుందని తెలిపారు, ఈ కార్యక్రమంలో సచివాలయ డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, ఏవో శ్రీనివాసులు, సొసైటీ చైర్మన్ కొండ రామాంజనేయులు, కన్వీనర్ కొండా పురుషోత్తం, మాజీ జెడ్పిటిసి మీనాక్షి నాయుడు, బోగేస్ స్వామి, జనార్దన్ స్వామి, ఏరూరు చంద్ర, నరసింహ, జయన్న, బెల్డోనా కోనంకి శ్రీనివాసులు, వీరాంజనేయులు, కొలిమి శీను, బర్మే గోపాల్, తదితరులు పాల్గొన్నారు.ద





## ఓర్వకల్లు ఐటిసి పొగాకు కంపెనీ వద్దా పొగాకు రైతులను పరామర్శించిన వైఎస్ఆర్సిపి పాణ్యం మాజీ ఎమ్మెల్యే





**ఓర్వకల్ ప్రతినిధి, ఫిబ్రవరి 24, (ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
పాణ్యం నియోజకవర్గం పరిధిలోని మంగళవారం రోజున ఓర్వకల్లు ఐటీసీ కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి,సి ఆర్ పేరుతో పోగాకు బెళ్ళు తిరస్కరణపై రైతుల ఆగ్రహం.రైతులతో కలిసి కొనుగోలు ప్రక్రియ సమీక్షించిన కాటసాని రామభూపాల్ రెడ్డి ప్రభుత్వమే పొగాకును కొనుగోలు చేసి, పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు.పొగాకు రైతుల సమస్యలను పరిష్కరించి వారికి తగిన రేటు కల్పించాలని డిమాండ్ చేసిన వైఎస్ఆర్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రామభూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో ఓర్వకల్లు మండల నాయకులు కార్యకర్తలు పొగాకు రైతులు తదితరులు పాల్గొన్నారు

## పిఎం మెడల్ స్కూల్ ను సెంట్రల్ నోడల్ ఆఫీసర్ ఇషితా గంగోలి త్రిపాఠి సందర్శించడం జరిగింది.



**ఓర్వకల్ ప్రతినిధి, ఫిబ్రవరి 24, (ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
ఓర్వకల్లు మండల కేంద్రంలో పిఎం ఆంధ్రప్రదేశ్ మెడల్ స్కూల్ ను మంగళవారం రోజున, సెంట్రల్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ ఇషిత గంగోలి త్రిపాఠి సందర్శించి స్కూల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్, సైన్స్ ల్యాబ్స్, పాల్ ల్యాబ్,కాంప్యుటార్ ల్యాబ్ , పిఎం కి సంబంధించిన అన్ని రకాల రికార్డులను అలాగే మొదలగునవి పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్టేట్ జిసిడిఓ జయలక్ష్మి ,డిఇఓ సుధాకర్ , ఎపిసి లోక్ రాజు, ఎంఈఓ జి ఓంకార్ యాదవ్ ,జిసిడిఓ స్నేహలత ,ఎ ఎం ఓ రఫిక్ , సి ఎం ఓ ధనరాజ్ మరియు ఎపి మెడల్ స్కూల్ ప్రిన్సిపాల్ జోషిలా వాట్స్ ,ఉపాధ్యాయులు మరియు విద్యార్థుని విద్యార్థులు పాల్గొనడం జరిగింది. విద్యార్థులు ప్రతి ఒక్కరు బాగా చదువుకోవాలని చెప్పారు మీ విదే నీ తల్లిదండ్రులు ఆశలు పెట్టుకొని ఉన్నారు దాన్ని ఒక ఉపాధ్యాయ దృష్టిలో పెట్టుకొని ప్రతి విద్యార్థి బాగా చదువుకొని మార్కులు మంచిగా తెచ్చుకోవాలి వారు సూచించారు

## పశు వైద్యశాల ఆధునీకరణకు చర్యలు
### అవసరమైన ఉపకరణాల సరఫరా
### -అసెంబ్లీలో మంత్రి అచ్చన్నాయుడు



**అమరావతి,ఫిబ్రవరి 24( రిపబ్లిక్ న్యూస్**
పశు వైద్యశాలల్లో సౌకర్యాలు, ఉపకరణాలను ఏర్పాటు చేస్తున్నామని మంత్రి అచ్చన్నాయుడు తెలిపారు. వైద్య శిబిరాలు ఏర్పాటుచేసి ఉచితంగా మందుల సరఫరా చేస్తున్నామన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో ప్రశ్నోత్తరాలు సందర్భంగా రాష్ట్రంలోని పశు వైద్యశాలల్లో సౌకర్యాల కొరత, వైద్యుల నియామకాలపై పర్చూరు ఎమ్మెల్యే ఏలూరు సాంబశివరావు ప్రశ్నకు వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడుసమాధానం ఇచ్చారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమైన శాఖలకు తాళాలు వేశారని.. అన్ని శాఖల్లో నిర్వహణను పూర్తిగా గాలికి వదిలేశారని విమర్శించారు. ఇబ్బందులను సరిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతోందని మంత్రి వివరించారు. వెటర్నరీ ఆసుపత్రుల భవనాలు చాలా వరకు శిథిలావస్థకు చేరాయని చెప్పారు. 2014-19 మధ్య కాలంలో నాబార్డ్ నిధులతో 326 భవనాలు మంజూరు చేశామని.. వాటిలో కొన్ని భవనాల నిర్మాణాలను అప్పట్లో పూర్తి చేశామని గుర్తుచేశారు. అయితే.. వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టాక కొత్త భవనాల నిర్మాణం నిలిపేసిందన్నారు. ఈ ఏడాది బ్జడెట్‌లో భవనాల మరమ్మతులు చేపడుతున్నామని తెలిపారు. త్వరలోనే వైద్యులు, సిబ్బంది నియామకాలు చేపడతామని మంత్రి అచ్చెన్నాయుడు సభలో ప్రకటించారు.

## పాఠశాలల్లో భద్రతా లోపాలపై జిల్లా న్యాయ సేవాధికార సంస్థ విచారణ

### గాయపడిన విద్యార్థులను పరామర్శించిన కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి -అవసరమైతే ఉచిత న్యాయ సహాయం అందిస్తామని హామీ





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఫిబ్రవరి 24)**
రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు ఈ నెల 11వ తేదీన సాక్షి పత్రికలో వచ్చిన "పాఠశాలలో విద్యార్థులకు భద్రత కరువు" అనే అంశంపై జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి, ఎడ్యుకేషన్ అధికారి సురేంద్ర ప్రసాద్‌తో కలిసి విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా స్థానిక బండిమిట్టలోని గవర్నమెంట్ ప్రైమరీ స్కూల్‌ను సందర్శించి, మూడవ తరగతి విద్యార్థిని షేక్ హీనా నిప్పు అంటుకుని గాయపడిన ఘటనపై పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులను విచారించారు. అనంతరం గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్‌కు వెళ్లి గాయపడిన షేక్ హీనాను, ఆమె తల్లిదండ్రులను పరామర్శించారు. వైద్యులను సంప్రదించి హీనా ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకుని, ఆమెకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.
తదుపరి మాధవి నగర్‌లోని నారాయణ హై స్కూల్‌లో తరగతి గదిలో సీలింగ్ ఫ్యాన్ ఊడి విద్యార్థులపై పడిన ఘటనపై కూడా విచారణ నిర్వహించారు. గాయపడిన సాయిచరణ్‌తో పాటు సహ విద్యార్థులను పరామర్శించారు.
ఎవరైనా న్యాయ సహాయం కోరితే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఉచితంగా అందిస్తామని తెలిపారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన భద్రతా చర్యలు తీసుకోవాలని పాఠశాల యాజమాన్యాలకు ఆదేశించారు.

## జిల్లా జైలులో భోజనం, వసతులపై బోర్డ్ ఆఫ్ విజిటర్స్ తనిఖీ

### ఖైదీలతో నేరుగా మాట్లాడిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి నాణ్యతపై సంతృప్తి






**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఫిబ్రవరి 24)**
సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఏర్పాటైన బోర్డ్ ఆఫ్ విజిటర్స్ బృందం మంగళవారం స్థానిక జిల్లా కారాగారాన్ని సందర్శించింది. ఈ బృందంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. కబర్ధి, కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి, జాయింట్ కలెక్టర్ నూరుల్ కామర్, జిల్లా అదనపు ఎస్పీ హుస్సేన్ పీరా పాల్గొన్నారు.
జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ తనిఖీలో ఖైదీలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు, యోగక్షేమాలు, అందుతున్న సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. ఖైదీలకు అందిస్తున్న భోజనం, వసతులు, బ్యారక్కుల పరిస్థితి, పరిశుభ్రత, జైలు ఆసుపత్రిలో వైద్య సేవలు, జైలు కిచెన్ తదితర అంశాలను బృందం పరిశీలించింది. అధికారులు స్వయంగా ఖైదీల భోజనాన్ని రుచి చూసి నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు. జైలు రికార్డులు, రిజిస్టర్లను పరిశీలించిన బృందం నిర్వహణపై ప్రశంసలు వ్యక్తం చేసింది. ఖైదీలకు ఉచిత న్యాయ సహాయం అందుతున్న విధానం, బెయిల్ మంజూరు పరిస్థితి, షూరిటీ లేని ఖైదీలకు వ్యక్తిగత బెయిల్ కోసం కోర్టులో పిటిషన్ దాఖలు చేసే అవకాశాలపై జిల్లా ప్రధాన న్యాయమూర్తి మార్గదర్శకాలు ఇచ్చారు. జైలు ప్రాంగణంలోని పచ్చదనం, పరిశుభ్రత, క్రమశిక్షణపై బోర్డు సభ్యులు సంతృప్తి వ్యక్తం చేస్తూ పెండింగ్ సమస్యల పరిష్కారానికి సూచనలు చేశారు. ఈ సందర్భంగా జైలు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రిజన్ లీగల్ ఎయిడ్ హెల్ప్ డెస్క్ మరియు క్లినిక్‌ను జిల్లా జడ్జి తనిఖీ చేశారు. అలాగే లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100పై ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ రాధిక, జిల్లా వ్యవసాయ జాయింట్ డైరెక్టర్ వరలక్ష్మి, పిడబ్ల్యూడీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విజయరాజు, ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ దీప్తి, జిల్లా ఇండస్ట్రీస్ ఆఫీసర్ అశోక్ కుమార్, డాక్టర్ మహేశ్వర ప్రసాద్, ఏఎల్ఎస్-సీఓ సురేంద్ర ప్రసాద్, ఆర్ అండ్ బి ఈఈ సునీల్ రెడ్డి, జైలు అధికారులు, లీగల్ ఎయిడ్ న్యాయవాది సులోచన, ఖైదీలు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియ వేగవంతానికి రాజకీయ పార్టీల సహకారం అవసరం

### ఓటర్ల జాబితా పారదర్శకతకు సమన్వయంతో పనిచేయాలి ఆర్వో పి. విశ్వనాథ్





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఫిబ్రవరి 24)**
ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను వేగవంతం చేయడానికి రాజకీయ పార్టీల సహకారం అత్యంత కీలకమని కర్నూలు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ స్పష్టం చేశారు. మంగళవారం వెంకటరమణ కాలనీలోని నగరపాలక కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియకు సంబంధించిన అంశాలపై విస్తృతంగా చర్చించారు.
ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ఎస్ఐఆర్ అనేది ఓటర్ల జాబితాను సమగ్రంగా పరిశీలించి సవరించే ప్రత్యేక ప్రక్రియగా ఆర్వో వివరించారు. అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా చేయడం, మరణించిన వారు, డూప్లికేట్ పేర్లు తొలగించడం, చిరునామా మారిన ఓటర్ల వివరాలు సరిచేయడం, కొత్తగా అర్హత పొందిన యువ ఓటర్లను ఓటర్ల జాబితాలో చేర్చడం ఈ ప్రక్రియ ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. ఈ విధంగా రూపొందే ఓటర్ల జాబితా పారదర్శకంగా, ఖచ్చితంగా ఉండడం ద్వారా ప్రజాస్వామ్య వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని ఆయన పేర్కొన్నారు.
ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించి ప్రజల్లో ఏర్పడే సందేహాలు, అపోహలను రాజకీయ పార్టీల ప్రతినిధుల సలహా సూచనలతో నివృత్తి చేసి, ఎన్నికల సంఘం అందించిన అధికారిక సమాచారాన్ని మాత్రమే ప్రజల్లోకి తీసుకెళ్లేలా సమన్వయంతో ప్రచారం చేయాలని సూచించారు. ప్రతి అర్హుడైన పౌరుడు తన ఓటు హక్కును వినియోగించుకునేలా అవగాహన కల్పించడం అందరి బాధ్యతగా పేర్కొన్నారు. బూత్ స్థాయి అధికారులు ఓటిపిలు అడగరని, గుర్తింపు కార్డుతోనే ఇంటింటికీ వచ్చి ధృవీకరణ చేపడతారని స్పష్టం చేశారు. ఎస్ఐఆర్‌కు సంబంధించిన ప్రచారాన్ని మరింత ఉధృతం చేస్తామని, బీఎల్‌వోలు ప్రజల వద్దకు వచ్చినప్పుడు సహకరించేలా రాజకీయ పార్టీల ప్రతినిధులు చొరవ చూపాలని ఆర్వో కోరారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ, ఎస్ఈ రమణమూర్తి, తహాశీల్దార్ రవికుమార్, డిప్యూటీ సిటీ ప్లానర్ వై. వెంకటరమణ, డిప్యూటీ తహాశీల్దార్ ధనుంజయ, ఎలక్షన్స్ సూపరింటెండెంట్ సుబ్బన్న తదితరులు పాల్గొన్నారు.

## అహోబిలం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం
# బ్రహ్మోత్సవాలను పటిష్టంగా నిర్వహించాలి

### భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సమగ్ర ఏర్పాట్లు చేయాలి
### జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా



**నంద్యాల, బ్యూరో ఫిబ్రవరి 24 రిపబ్లిక్ న్యూస్**
అహోబిలం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలను ఎటువంటి లోపాలు లేకుండా భక్తిశ్రద్ధలతో, పటిష్టంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో బ్రహ్మోత్సవాల నిర్వహణపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ యుగంధర్ బాబు, నంద్యాల ఆర్డీఓ విశ్వనాథ్, ఆలయ పరిపాలనాధికారి రామానుజన్ మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫిబ్రవరి 21వ తేదీన ప్రారంభమైన అహోబిలం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు మార్చి 4వ తేదీ వరకు నిర్వహించబడుతున్నాయని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా ఎగువ మరియు దిగువ అహోబిలాల్లో జరిగే కళ్యాణోత్సవాల సందర్భంగా భక్తుల రద్దీ అధికంగా ఉండే అవకాశం ఉన్నందున ముందస్తు ప్రణాళికతో సమగ్ర చర్యలు చేపట్టాలని సూచించారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ ప్రవేశ మార్గాల వెంట చలువ పందిళ్లు ఏర్పాటు చేయాలని, ఆలయ పరిసరాలను శుభ్రంగా, పచ్చదనంతో ఉంచేందుకు చర్యలు తీసుకోవాలని డీపీఓను ఆదేశించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా తగిన వైద్య సిబ్బంది, అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని వైద్యశాఖ అధికారులకు సూచించారు. పార్కింగ్ సదుపాయాలు, తాత్కాలిక మరుగుదొడ్లు, పారిశుద్ధ్యం, త్రాగునీటి సరఫరా వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆర్డీఓను ఆదేశించారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని జలప్రసాదం కౌంటర్ల సంఖ్యను పెంచాలని సూచించారు. భక్తుల రవాణా సౌకర్యార్థం అవసరమైన సంఖ్యలో బస్సులు సిద్ధంగా ఉంచాలని, బ్రహ్మోత్సవాల సమయంలో టోల్ రుసుము మినహాయింపుపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రముఖుల వేదిక, రథం తదితర ఏర్పాట్లను ఆర్ అండ్ బీ అధికారులు సమగ్రంగా పరిశీలించాలని ఆదేశించారు. విద్యుత్ తీగలు ఎక్కడా వేలాడకుండా భద్రతా ప్రమాణాలు పాటించాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. దిగువ అహోబిలంలో లడ్డు కౌంటర్లను పెంచి భక్తుల రద్దీని తగ్గించాలని పేర్కొన్నారు. త్రాగునీరు మరియు ఇతర అవసరమైన వస్తువులు ఒకే ధరకు విక్రయించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత తహాశీల్దార్‌కు ఆదేశించారు. నీటి కుంటల వద్ద భద్రతా చర్యలుగా గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని, క్యూలైన్లలో ఉన్న భక్తులకు త్రాగునీరు, మజ్జిగ సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

# సీనియర్ జర్నలిస్ట్ ఎస్. జేమ్స్ ఆనందరావు మృతి
# జర్నలిస్ట్ సమాజానికి తీరని లోటు

## యుజెఎఫ్ ఆధ్వర్యంలో సంతాపసభ - సేవలను కొనియాడిన వక్తలు

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఫిబ్రవరి 24)**
సీనియర్ జర్నలిస్ట్ ఎస్. జేమ్స్ ఆనందరావు మృతి జర్నలిస్ట్ సమాజానికి తీరని లోటని సంతాపసభలో వక్తలు అభిప్రాయపడ్డారు. మంగళవారం కర్నూలు జిల్లా కలెక్టర్ కార్యాలయం సమాచార శాఖ భవన్ ప్రాంగణంలో సీనియర్ జర్నలిస్ట్, నిత్యభాను, స్వచ్ఛప్రభ పత్రికల ఎడిటర్, యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం (యుజెఎఫ్) కల్లూరు మండల నాయకులు ఎస్. జేమ్స్ ఆనందరావు మృతి సందర్భంగా యుజెఎఫ్ జిల్లా కమిటీ అధ్యక్షుడు గిలిగిత్త విజయ్ కుమార్, కార్యదర్శి యు. రాజశేఖర్ ఆధ్వర్యంలో సంతాప సభ నిర్వహించారు. కార్యక్రమానికి వ్యవస్థాపక అధ్యక్షుడు నీలం సత్యనారాయణ, గౌరవాధ్యక్షుడు పి. యూసుఫ్ ఖాన్, నాయకులు వి. విజయ్ కుమార్, నగర కమిటీ అధ్యక్షుడు పి. నాగేంద్రుడు, బిఆర్కె న్యూస్ ప్రతినిధి బసవరాజు, ఆంధ్రప్రభ ప్రతినిధి సాయికుమార్ నాయుడు తదితరులు హాజరయ్యారు. ముందుగా జేమ్స్ ఆనందరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ, జేమ్స్ ఆనందరావు సీనియర్ జర్నలిస్ట్‌గా సమాజం కోసం చిత్తశుద్ధితో పనిచేశారని కొనియాడారు. ఆయన



భౌతికంగా లేకపోయినా, ఆయన కలం సమాజ అభివృద్ధికి ప్రేరణగా నిలుస్తూనే ఉంటుందని పేర్కొన్నారు. తోటి జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేసిన నాయకుడిగా కల్లూరు మండలంలో ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి జర్నలిస్ట్ కృషి చేయాలని పిలుపునిచ్చారు. జేమ్స్ ఆనందరావు కుటుంబానికి యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం (యుజెఎఫ్)తో పాటు కర్నూలు జర్నలిస్ట్ సమాజం అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో యుజెఎఫ్ జిల్లా నాయకులు మల్లికార్జున, దామోదరం సంజీవయ్య, మధు, కిషోర్ రెడ్డి, శేఖర్, లక్ష్మీనారాయణ, నజీర్ బషా, సురేష్ తదితర జర్నలిస్టులు, కెమెరామెన్‌లు పాల్గొన్నారు.

# విద్యార్థులకు క్రీడలు ఒత్తిడిని తగ్గిస్తాయి.

### ...విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు ప్రోత్సాహాన్ని ఇస్తాయి- ఆర్డీవో

**నంద్యాల ఫిబ్రవరి 24( రిపబ్లిక్ న్యూస్) :**
విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు ప్రోత్సాహాన్ని అందిస్తాయని,క్రీడలతో మానసిక ఒత్తిడిలు తగ్గిస్తాయని ఆర్డీఓ సి.విశ్వనాథ్ పేర్కొన్నారు. పట్టణంలోని బాలాజీ కాంప్లెక్స్ లోని శ్రీ సంకల్ప్ పాఠశాలలో వార్షిక క్రీడా దినోత్సవం - బ్లేజింగ్ రాకెట్స్-2026కు సంబంధించిన రెండవ రోజు సోమవారం కార్యక్రమం అత్యంత ఘనంగా జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నంద్యాల ఆర్.డి.ఓ శ సి విశ్వనాథ్ , సంకల్ప్ పాఠశాలల అధినేత సుధాకర్ , సతీమణి రమ్యా రెడ్డి ,పాఠశాల ప్రిన్సిపల్ పాఠశాల బోధన బోధనేతర సిబ్బంది విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. ముఖ్య అతిథి గౌరవ సత్కారం తదనంతరం వారి చేతుల మీదుగా బహుమతి ప్రధానోత్సవం జరిగింది.విద్యార్థులు వారి తల్లిదండ్రులకు మధ్య వివిధ వినోద క్రీడలను నిర్వహించారు. విద్యార్థులకు వారి గణ విభాగాల మధ్య వివిధ క్రీడా పోటీలు కబడ్డీ, కోకో, క్రికెట్, వాలీబాల్, షాట్ పూట్, త్రోబాల్, పరుగుపందెం, టగ్ ఆఫ్ వార్ తో పాటు వివిధ రకాల వినోద క్రీడలలో విద్యార్థులు అత్యుత్సాహంగా



పాల్గొని, పోటాపోటీగా ఆడి తమదైన సత్తాను ప్రదర్శించారు. క్రీడా ప్రాంగణం ఆనంద కేరింతలతో, కరతాళ ధ్వనులతో మారుమ్రోగింది.
ముఖ్య అతిథులు తమ సందేశంలో విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలలో ప్రోత్సాహనివ్వడం ఆనందంగా ఉందని, క్రీడలు విద్యార్థులలో శారీర దృఢత్వాన్ని, మానసిక ఉల్లాసాన్ని, క్రమశిక్షణను, వివిధ నైపుణ్యాలను, ఒత్తిడిని, ఆందోళనలను క్రీడలు తగ్గిస్తాయని మంచి నిద్రకు ఆరోగ్యానికి దోహదపడతాయని తెలిపారు. ఈ పాఠశాల క్రీడా మైదానం అద్భుతంగా అనేక సౌకార్యాలతో విశాలంగా ఉందని కొనియాడారు.పోటీలలో పాల్గొని విజయం సాధించిన ప్రతి జట్టుకు, ప్రతి ఒక్కరికి షీల్డ్స్, మేమెంటోస్, మెడల్స్ , ప్రశంసా పత్రాలతో సత్కారిస్తూ బహుమతి ప్రధానం ముఖ్య అతిథుల చేతుల మీదుగా జరిగింది.ఈ క్రీడా వార్షిక దినోత్సవాన్ని రెండు రోజుల పాటు ఘనంగా నిర్వహించడానికి తోడ్పడిన ప్రతి ఒక్కరికి పాఠశాల యాజమాన్యం పేరుపేరున ధన్యవాదములు తెలియజేశారు. ఇంతటితో ఈ కార్యక్రమం ఆనందోత్సవాల మధ్య ముగిసినది.

# మహిళల భద్రత అధిక ప్రాధాన్యత కల్పిస్తూ
# అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి

**రౌడీ షీటర్లు మళ్లీ నేరాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకోండి**

**శాంతిభద్రతల విషయంలో రాజీ లేకుండా విధులు నిర్వహించండి**

**జిల్లా పోలీసు అధికారులతో నేర సమీక్షా**

**జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్**

**నంద్యాల క్రైం, ఫిబ్రవరి 24, (రిపబ్లిక్ న్యూస్):** పట్టణంలోని బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ జిల్లా పోలీసు అదికారులతో నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం నందు పోలీస్ స్టేషన్ల వారీగా పెండింగ్ కేసులు వాటి స్థితిగతులు, నమోదైన కేసుల్లో నిందితుల అరెస్టు, కేసుల దర్యాప్తు తీరుతెన్నులు వాటి పురోగతిపై సంబంధిత పోలీస్ అధికారులతో ఆరా తీసి సమీక్షా నిర్వహించడం జరిగింది. పోలీస్ స్టేషన్ల వారీగా యూఐ కేసులు తగ్గించుకోవాలన్నారు.నిర్ణీత గడువులోపు పెండింగ్ కేసులను పరిష్కార దశకు తీసుకురావాలన్నారు.
గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులు, మర్డర్, ప్రాపర్టీ, చీటింగ్, రోడ్డు ప్రమాదాలు తదితర కేసులపై సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేయడం జరిగింది. గ్రామ, వార్డులలో



మహిళలలో ప్రజలతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి మహిళల భద్రతపై అధిక ప్రాధాన్యతనిస్తూ అవగాహన కార్యక్రమాలు చేపట్టండి. శాంతి భద్రతల పరిరక్షణలో రాజి లేకుండా విధులు నిర్వహిస్తూ చట్ట వ్యతిరేక అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ప్రత్యేక నిఘా ఉంచండి రౌడీషీటర్లు మళ్లీ నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవాలి. ప్రాపర్టీ నేరాల్లో నిందితులను త్వరగా పట్టుకొని దొంగిలించిన సొత్తును రికవరీ చేయాలన్నారు. రికవరీ అయిన సెల్ఫోన్లని ప్రతినెల మొదటిరోజు జిల్లా పోలీస్ కార్యాలయం నుండి బాధితులకు నేరుగా అందించండి. రాబోయే లోక్ అదాలత్ సందర్భంగా కేసుల పరిష్కారంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోండి. నేర



నియంత్రణలో బీట్లు, పికెట్స్ ఏర్పాటు చేసుకొని అధికారులు తరుచుగా బీట్ చెక్ చేస్తూ సిబ్బందికి సూచనలు ఇవ్వాలన్నారు. దొంగతనాలు, దోపిడీలు, తదితర నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న ఎన్.బి. డబ్ల్యు. లపై ప్రత్యేక శ్రద్ధ ఉంచి పరిష్కార దిశగా చర్యలు తీసుకోండి. కాలేజీలు, వసతి గృహాలు, ప్రార్ధన ఆలయాలు చర్చి, మసీదు, దేవాలయ పరిసర ప్రాంతాలలో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలి. ఈ కార్యక్రమంలో నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పీ ఎం .జావళి, రామాంజి నాయక్, శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి శ్రీనివాసరెడ్డి, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# నంద్యాల పట్టణ కేంద్రంలో ఆకస్మిక వాహన తనిఖీలు

### అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాల కట్టడికి తనిఖీలు చేపట్టినట్లు వెల్లడించిన రెండవ పట్టణ ఇన్స్పెక్టర్

**నంద్యాల క్రైం, ఫిబ్రవరి 24, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లా వ్యాప్తంగా నిషేధిత వస్తువులు అక్రమ రవాణా జరగకుండా, చట్ట వ్యతిరేక కార్యకలాపాలను కట్టడి చేయడంలో భాగంగా ఆకస్మికంగా వాహన తనిఖీలు చేపట్టాలన్న జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఆదేశాల మేరకు నంద్యాల రెండవ పట్టణ ఇన్స్పెక్టర్ అశ్రర్ భాషా సిబ్బంది సహాయంతో రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాలలో ఆకస్మికంగా వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా పలు



మోటార్ సైకిల్ లను, కార్లు ఆటోలను తనిఖీ



చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ ఎవరైనా నిషేధిత వస్తువులు అక్రమ రవాణా చేసిన లేదా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

## మెప్మా ఆందోల్ జోగిపేట్ పట్టణ మహిళా సమాఖ్య సమావేశము



**ఆందోల్ ప్రతినిధి ఫిబ్రవరి 24( రిపబ్లిక్ న్యూస్**
ఈరోజు ఉదయం 11 గంటలకు నిర్వహించుట జరిగినది. ఇట్టి సమావేశమునకు గౌరవ పురపాలక సంఘ చైర్మన్ శ్రీ.కృష్ణ రెడ్డి గారు మరియు గౌరవ వైస్ చైర్మన్ శ్రీ.ఆకుల సత్యనారాయణ(చిట్టి బాబు) గారూ హాజరయ్యారు. సమావేశములో మొత్తం 15 సమాఖ్యల నుండి అధ్యక్షులు మరియు ఆర్పీ లు హాజరయ్యారు. గౌరవ ఛైర్మన్ గారిని సభ్యులు మహిళలు ప్రతి నెల సమావేశం జరుపుకొనుటకు వార్డులలో మహిళా బిల్డింగ్ ఏర్పాటు చేయాలని కోరగా ఛైర్మన్ గారు తప్పకుండా 4 బిల్డింగ్ లను త్వరలో మంత్రి గారి అనుమతితో ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం జరిగినది। సమావేశానికి విచ్చేసిన గౌరవ పురపాలక సంఘ చైర్మన్ శ్రీ.కృష్ణ రెడ్డి గారు మరియు గౌరవ వైస్ చైర్మన్ శ్రీ.ఆకుల సత్యనారాయణ(చిట్టి బాబు) గారిని పులమలా శాలువతో సత్కరించుట జరిగినది. ఇట్టి సమావేశం లో మెప్మా టిఎంసి బిక్షపతి గౌడ్ మరియు ఆందోల్- జోగిపేట పట్టణ సమాఖ్య తరుపున అధ్యక్షురాలు,కార్యదర్శి మరియు సమాఖ్య సభ్యులు ఆర్పీ లు పాల్గొన్నారు.

# నాగర్ కర్నూలు జిల్లా కుమ్మర గ్రామంలో మల్లన్న జాతరలోని విషాదకర సంఘటన.

**రెండు నెలల పసికందు బేబీ మౌనిక ఆలయ అధికారుల చేతుల్లో హత్యకు గురైనది..**

**ఈ హత్యను పురస్కరించుకొని నిరసన కార్యక్రమం,**

**కొవ్వొత్తుల ర్యాలీ చేపట్టిన పటాన్చెరు బహుజన్ సమాజ్ పార్టీ అసెంబ్లీ కమిటీ.**



**ఆందోల్ ప్రతినిధి ఫిబ్రవరి 24( రిపబ్లిక్ న్యూస్)**
అసెంబ్లీ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక రజక సంఘం సహాయంతో రజక సంఘం, కమిటీ పెద్దలు బాలరాజ్ అన్న శ్రీనన్న మహేష్ అన్న అదే విధంగా యువకులు శ్రవణ్ వారి బృందం ఇంకా మహిళలు స్థానిక ప్రజలు కొవ్వొత్తుల ర్యాలీకి మద్దతు పలికారు. ఈ సందర్భంగా బహుజన్ సమాజ్ పార్టీ జనరల్ సెక్రెటరీ ప్రశాంత్, సీనియర్ నాయకులు జనార్ధన్, శ్రీను, బాల్రాజ్, విజయ్ తదితరులు ఈ సంఘటనను తీవ్రంగా ఖండిస్తూ బాధితులకు న్యాయం జరగాలని మరియు ఆ నిందితులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేయడం జరిగింది. అదేవిధంగా స్థానిక రజక సంఘం కమిటీ వారు, యువకులు, మహిళలు తమకు జరిగిన అన్యాయాన్ని ప్రస్తావిస్తూ రాష్ట్రంలోని రజక సంఘం అందరూ ఐక్యంగా ఉన్నారని పిలుపునిచ్చారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకూ అదే విధంగా నిందితులకు శిక్ష పడే వరకు వారు ప్రభుత్వం పైన పోరాటం చేస్తామని అన్నారు.

# జిల్లా వ్యాప్తంగా స్కూల్లో కాలేజీలలో శక్తి టీం బృందాలు విస్తృత అవగాహన



**నంద్యాల క్రైం, ఫిబ్రవరి 24,(రిపబ్లిక్ న్యూస్):** ద
జిల్లా వ్యాప్తంగా స్కూలు, కాలేజీలలో మహిళా భద్రత, సైబర్ క్రైమ్, శక్తి యాప్ లపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్న జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఆదేశాల మేరకు నంద్యాల డిస్టిక్ శక్తి టీం బృందం, వన్ స్టాప్ సెంటర్ సిబ్బంది, డిస్టిక్ ఈగల్ టీం సిబ్బందితో కలిసి



పాణ్యం మండలం కొనిదేడు గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు గల విద్యార్థినిలకు శక్తి యాప్ వలన కలిగే ప్రయోజనాల గురించి, సైబర్ క్రైమ్ నేరాలు, బాల్యవివాహాలు, చైల్డ్ వెల్ఫేర్ ఉమెన్ వెల్ఫేర్ మొదలగు వాటి గురించి వివరించి అవగాహన కల్పించడం జరిగింది. వన్ స్టాప్ సెంటర్ సిబ్బంది మాట్లాడుతూ మహిళలపై జరిగే అఘాయిత్యాలు, మహిళల భద్రత గురించి, వన్ స్టాప్ సెంటర్ యొక్క ప్రాముఖ్యతను తెలిపి లైంగిక వేధింపుల గురించి వివరించి అప్రమత్తంగా ఉండాలని తెలియజేయడం జరిగింది. ఈగల్ టీం సిబ్బంది మాట్లాడుతూ చెడు అలవాట్లకు,మత్తు పదార్థాలకు అలవాటు పడవద్దని ఉన్నత చదువులు చదువుకొని మీ కుటుంబ సభ్యులకు గురువులకు మంచి పేరు తీసుకుని రావాలని పలు సూచనలు చేయడం జరిగింది.

# పులివెందులకు చేరుకున్న జగన్

### ఘనంగా స్వాగతించిన పార్టీ నేతలు

పులివెందుల**ఫిబ్రవరి 24( రిపబ్లిక్ న్యూస్**
మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పులివెందుల చేరుకున్నారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా మంగళవారం, జగన్ పులివెందులకు బయల్దేరి వెళ్లారు. ఆయన ప్రజలను ప్రత్యక్షంగా కలుసుకుని సమస్యలు తెలుసుకోనున్నారు. పులివెందులలోని



భాకరావిపురం క్యాంప్ ఆఫీస్‌లో ప్రజాదర్బార్ నిర్వహిస్తారు. రాత్రికి అక్కడి నివాసంలో బస చేస్తారు. బుధవారం ఉదయం 9.30 గంటలకు పులివెందుల నివాసం నుంచి బయలుదేరి వేంపల్లి మండలం నందిపల్లి చేరుకుంటారు. అక్కడ వెలసిన నూతన నందీశ్వర ఆలయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవాల సందర్భంగా జరిగే ప్రత్యేక పూజల్లో పాల్గొంటారు. మధ్యాహ్నం పులివెందుల చేరుకుని భాకరాపురం క్యాంప్ ఆఫీస్‌లో ప్రజాదర్బార్ నిర్వహిస్తారు. రాత్రికి అక్కడి నివాసంలో బస చేస్తారు.



# పురుగులు పట్టిన కాలుతో
# మహిళ నరకయాతన



## ఎన్నో రోజులుగా చీకటి గదిలో ఒంటరి జీవనం
## చేపల హరి మానవత్వం .. భాషా సంకల్పం
## తక్షణమే స్పందించి ప్రభుత్వ ఆసుపత్రికి చేర్చారు
## ఓ అభాగ్యురాలకు ప్రాణం పోశారు
## శభాష్ చేపల హరి సలాం భాష



అపస్మారక స్థితిలో ఉన్న చంద్రకళను ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తున్న దృశ్యం

**రిపబ్లిక్ స్పెషల్ స్టోరీ, ఫిబ్రవరి 24, అనంతపురం**
ఓ అభాగ్యురాలు కాలు కుళ్ళిపోవడంతో పురుగులు సగం పాదాన్ని తినేశాయి. చీకటి గదిలో ఒంటరిగా జీవిస్తున్న మహిళ ఎన్నో రోజులుగా ఆకలితో అలమటించి నిస్సహాయ స్థితిలో ఉండిపోయింది. అక్కడ ఎవరు ఆమెని పట్టించుకున్న పాపాన పోలేదు. మనుషులు మానవత్వాన్ని మరిచారో ఏమో...కానీ ఆ మహిళ ఎన్నో రోజులుగా నరకాయాతన అనుభవించింది. చీకటి గది మొత్తం దుర్వాసన అయినా ఆ మహిళ ఆకలిని, కాళ్ల నొప్పిని భరిస్తూ ... ఎన్నో రోజులుగా ఆ చీకటి గదిలోనే గడిపింది. చుట్టూ నివాస ప్రాంతాలు ఉన్నప్పటికీ ఏ ఒక్కరూ పట్టించుకోలేదు. పలకరించిన సందర్భమూ లేదు. నొప్పిని భరించలేక గోడోమని ఏడుస్తూనే ..ఇంటిలో ఒంటరిగానే ఉంది.

### చీకటి గదిలో బతుకుతుండడం జుగుప్సాకరం

లక్ష్మీ నగర్ భరతమాత స్కూలు పక్కనున్న
బలిజ చంద్రకళ (57) కాలు కుళ్లిపోయి పురుగులు తినేశాయి. ఇల్లు మొత్తం దుర్వాసన,ఆ వాసన భరిస్తూ చీకటి గదిలో దాదాపు 60 రోజులు అన్నం తినకుండా నిస్సహాయ స్థితిలో పడిపోయిన ఓ మహిళ యదార్థ సంఘటన నగరంలో చోటుచేసుకుంది. ఒంటరిగా ఉన్న ఆమెను చుట్టుపక్కల వాళ్ళు ఎవరు కనీసం గుర్తించలేకపోయారు. ఏకంగా 60 రోజులు ఒక మహిళ అన్నం తినకుండా, నీళ్లు తాగకుండా నిస్సహాయ స్థితిలోనే చీకటి గదిలో దుర్వాసనలో బతుకుతుండడం జుగుప్సాకరమే....ఏ వ్యక్తి అయినా అన్నం, నీరు లేకుండా దాదాపు వారం పది రోజులు ఉంటే ఎవరైనా చనిపోవడం సత్యం. అలాంటిది ఓ చీకటి గదిలో ఆ మహిళ ఎవరి పలకరింపును నోచుకోకుండా .. ఒంటరిగా ఉంటూ 60 రోజులు గడపడం అంటేనే.. ఒళ్ళు గగుర్పాటుకు గురవ్వాల్సిందే..దేవుడు ఆమెకు ఎందుకు ఈ శిక్ష విధించాడో తెలియదు కానీ.. బంధువులు ఉన్నారో లేదో తెలియని పరిస్థితి, చుట్టుపక్కల వారు ఉన్నా కూడా పలకరింపుకు నోచుకోని పరిస్థితి ఆమెను చూస్తేనే ఎవరికైనా కళ్ళనిండా నీళ్లు రాయాల్సిందే.. ఏ పాపం మూట కట్టుకుందో తెలియదు కానీ... ఆమెకు దేవుడు వేసిన శిక్ష ఒక రకంగా చెప్పాలంటే మరణంతో సమానమే... ఈ మాటలు వింటేనే ఏ ఒక్కరికైనా మనసు చలించాల్సిందే. ఇలాంటి వారికి సహాయం అందించాల్సిందే. అది మన కర్తవ్యం, బాధ్యత.

### నిస్సహాయ స్థితిలో ఉన్న మహిళను చూసి చలించి

చీకటి గదిలో ఎన్నో రోజులుగా బ్రతుకుతూ ... ఆ ఒంటరి మహిళ కాలు పురుగులు పట్టి తినేస్తున్నా.. అరవలేని పరిస్థితిలో ఉన్న ఆమెను కార్పొరేటర్ చేపల హరి ఈ పరిస్థితిని చూసి చలించిపోయాడు. మానవత్వంతో ఆ మహిళకు తన శక్తి మేరకు సహాయ సహకారాలు అందించాలని, ఎలాగైనా ఆమెను ప్రాణాలతో కాపాడాలని
ప్రయత్నం చేయసాగాడు. అందులో భాగంగా మంగళవారం ఆ నిస్సహాయ స్థితి మహిళ పరిస్థితిని కల్లారా చూసి దిగ్భ్రాంతికి గురయ్యాడు. ఎలాగైనా ఆమెను రక్షించాలని తన మనసులో అనుకున్నాడు. అనుకున్నదే అదునుగా మానవతా దృక్పథంతో ఐ ఎమ్ ఎమ్ భాష కు ఫోన్ చేసి జరిగిన విషయాన్ని తెలిపారు.

### ఆమె దగ్గరకు ఎవ్వరూ రాని పరిస్థితి

ఐఎంఎం భాష మానవతా దృక్పథంతో తక్షణమే స్పందించి చీకటి గది అంతా రక్తంతోనే తడిసి ఆరిపోయి ఉండడంతో నివ్వెర పోయారు. కాలుకు రక్తం, పురుగులు పట్టడంతోకల్లారా చూసి చలించిపోయాడు. ఇల్లంతా దుర్వాసన .. ఆమె దగ్గరకు ఎవ్వరూ రాని పరిస్థితి ఏర్పడింది. దుర్వాసన, కాలుకు పురుగులు పట్టడం, కాలు చీము రక్తం ఉన్న వీటన్నిటిని చూసి ఉద్రేకానికి లోనయ్యారు.
ఎలాగైనా ఈమెను ఆసుపత్రికి చేర్చి మెరుగైన వైద్యం చేయించాలని చేపల హరి, వారి మిత్రబృందంతో కలిసి అంబులెన్స్ కి ఫోన్ చేయడంతో... హుటాహుటిన అంబులెన్స్ లో సర్వజన ఆసుపత్రికి తీసుకెళ్లారు.
చేపల హరి ఈ విషయాన్ని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటప్రసాద్ కు చేరవేయడం జరిగింది. అందులో భాగంగా వెంటనే ఎమ్మెల్యే దగ్గుపాటి స్పందించి మెరుగైన వైద్యం అందించాలని సర్వజన ఆసుపత్రి వైద్యులకు సూచించారు. ఎమ్మెల్యే దగ్గుపాటి సూచనల మేరకు నిస్సహాయ స్థితిలో ఉన్న మహిళను సర్వజన ఆసుపత్రిలో చేర్చుకొని వైద్యులు మెరుగైన చికిత్సను అందిస్తున్నారు.

### సేవ చేయడం అంటే దేవుడు మనిషికి ఇచ్చిన వరమే

కాలం ఒకేలా ఉండదు అలా అని పరిస్థితులు ఒకేలా ఉండవు. కాలమే సమాధానం చెబుతుంది అని ఊదర మాట మనం అంటూనే ఉంటాం. కానీ ప్రకృతి ఏ సమయానికి ఏం జరగాలో అది జరిగే విధంగా సహకరిస్తూ ఉంటుంది. ఇది జగమెరిగిన సత్యం. ఓ మహిళ 60 రోజులు చీకటి గదిలో కాలుని పురుగులు తినేస్తున్నప్పటికీ అప్పరస్మారక స్థితిలోనే ఉంటూ ఎంతో నరకం అనుభవించింది. విన్న వారికి... ఒళ్ళు జలదరించినప్పటికీ.. ప్రత్యక్షంగా ఆ పరిస్థితిని కల్లారా చూసి.. సేవ చేయడం అంటే దేవుడు ఆ మనిషికి ఇచ్చిన వరమే . ఏ ఒక్కరూ ఆ మహిళను పలకరించకపోగా.. అంతకంటే మించి దగ్గరకు రాకుండా పోగా.. దుర్వాసన వస్తున్నప్పటికీ ఆమె దగ్గరికి వెళ్లాలంటేనే భయాందోళనకు గురవ్వాల్సిన పరిస్థితి ఏర్పడినప్పటికీ, దుర్వాసనను అధిగమించి, నిస్సహాయ స్థితిలో ఉన్న ఆమెను వైద్య చికిత్స కోసం తీసుకెళ్లడానికి ప్రయత్నమే... సాహసంతో కూడుకున్నది. చేపల హరి మానవతా దృక్పథం,ఐఎంఎం భాష సంకల్పమే ఆ మహిళను కాపాడాయి. మనిషి రూపంలో మానవత్వం పరిమళించింది. అభాగ్యురాలను ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్య చికిత్సలు చేయిస్తున్నారు. ఆమె త్వరగా కోలుకోవాలని ఆశిద్దాం.



బలిజ చంద్రకళ (57)కుడి కాలు సగం పాదం పురుగులు తినేసిన దృశ్యం

---

## జమ్మలబండ లో ఘనంగా జాతర మహోత్సవం....

### 5. మండలాల విలేకరులును ఆహ్వానించిన గోవిందరాజు...



**గుడిబండ, (రిపబ్లిక్ న్యూస్) ఫిబ్రవరి 24:** గుడిబండ మండలంలోని జమ్మలబండ గ్రామ పంచాయతీ పరిధిలో జాతర ఉత్సవాలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా జమ్మల బండ గ్రామపంచాయతీ చెందిన జనసేన దినపత్రిక విలేఖరి గోవిందరాజు ప్రత్యేకంగా మడకశిర నియోజకవర్గంలోని ఐదు మండలాల విలేకరులను ఆహ్వానించారు. ఆహ్వానిత విలేకరులను గౌరవిస్తూ, గోవిందరాజు తన నివాసం వద్ద ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో స్థానిక సమస్యలు, ప్రజా అవసరాలు, గ్రామ అభివృద్ధి అంశాలు చర్చకు వచ్చాయి. ఐదు మండలాల విలేకరులు ఒకే వేదికపై కలవడం ద్వారా గ్రామస్థాయిలో జరుగు జాతరలకు మీడియా ప్రాధాన్యం మరింత పెరిగింది. గ్రామ ప్రజలు విలేకరుల సమక్షంలో తమ అభిప్రాయాలను వ్యక్తం చేయగా, గోవిందరాజు వారిని సత్కరించి, స్థానిక పత్రికా రంగానికి ఉన్న ప్రాధాన్యతను గుర్తు చేశారు.

## రంజాన్ పురస్కరించుకొని విందులో పాల్గొన్న ఈశ్వర్



**గుత్తి ఫిబ్రవరి 24( రిపబ్లిక్ న్యూస్(**
గుత్తి పట్టణం లో ఖాజా బందెనవాజ్ కట్ట వద్ద రంజాన్ పురస్కరించుకొని ముస్లిం సోదరులకు విందు ఏర్పాటు చేసిన యువ నాయకుడు గుమ్మనూరు ఈశ్వర్ ఆదేశాలతో ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు చికెన్ శీనా యాదవ్ రంజాన్ మసాన్ని పురస్కరించుకొని శుభ సందర్భంగా ముస్లిం సోదరీ సోదరీమణులకు విందు ఏర్పాటు చేయడం యువనేత గుమ్మనూరు ఈశ్వర్ మాట్లాడుతూ రంజాన్ పవిత్ర మైన నెలలో ముస్లిం సోదరీ సోదరమణులకు విందు ఏర్పాటు చేయడం చాలా సంతోషకరంగా ఉందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రతాప్ ఆస్పత్రి అభివృద్ధి కమిటీ మెంబర్ చికెన్ శీనా ఎంపీటీసీ నారాయణస్వామి రంగారెడ్డి బోర్వెల్ నాగరాజ్ భాష రసూల్ గుత్తి మండలం మరియు పట్టణ కూటమి నాయకులు కార్యకర్తలు అనుబంధ కమిటీ సభ్యులు అనుబంధ కమిటీ సభ్యులు పాల్గొని విజయంతో చేయడం జరిగినది...

## హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసుల ఆపరేషన్

### 16 రాష్ట్రాల్లోని 104 మంది సైబర్ నేరగాళ్ల అరెస్ట్

హైదరాబాద్**ఫిబ్రవరి 24( రిపబ్లిక్ న్యూస్** ఆపరేషన్ ఆక్టోపస్' పేరుతో హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు భారీ ఆపరేషన్ చేపట్టారు. మొత్తం 16 రాష్ట్రాల్లోని 104 మంది సైబర్ నేరగాళ్లను అరెస్ట్ చేశారు. నిందితుల్లో బ్యాంకు అధికారులు కూడా ఉన్నారు. 32 బృందాలతో 16 రాష్ట్రాల్లో 10 రోజుల పాటు ఈ ఆపరేషన్ కొనసాగింది. నిందితులపై దేశవ్యాప్తంగా 1,055 కేసులు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ఇప్పటి వరకు వీరు పలు సైబర్ నేరాల్లో రూ.127 కోట్లకు పైగా మోసాలకు పాల్పడినట్లు నిర్ధారించారు. వారి నుంచి రూ.36 లక్షల నగదుతో పాటు 204 మొబైల్ ఫోన్లు, 141 సిమ్‌కార్డులు, 152 బ్యాంక్ పాస్‌బుక్‌లు, 234 డెబిట్ కార్డులు, 26 ల్యాప్‌టాప్‌లు స్వాధీనం చేసుకున్నారు.

## సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని బాధ్యతగా ముందుకు తీసుకెళ్దాం

### గుంతకల్ నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త వాసగిరి మణికంఠ .

**గుత్తి ఫిబ్రవరి 24 (రిపబ్లిక్ న్యూస్)**
గుత్తి పట్టణంలో జనసేన పార్టీ నాయకులు ఈనెల 26వ తారీకు నుండి మార్చి పదో తారీకు వరకు జరుగు క్రియాశీలక సభ్యత్వ నమోదు సన్నాక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గుంతకల్ నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త వాసగిరి మణికంఠ మాట్లాడుతూ జనసైనికులకు, వీరమహిళలకు అండగా నిలిచేందుకు, వారి జీవితాలకు, కుటుంబాలకు రక్షణ కల్పించాలనే ఉద్దేశంతో, వారిని కొత్తతరం నాయకులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో జనసేన "ఉద్యమి" సభ్యత్వ నమోదు కార్యక్రమానికి జనసేన పార్టీ అధినేత శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ శ్రీకారం చుట్టారు.కేవలం సభ్యత్వం వల్ల 5 లక్షల ప్రమాద బీమా మాత్రమే కాకుండా, వారికి నాయకత్వ అవకాశాలు కల్పించే అవకాశాలు ఈ ఉద్యమి సభ్యత్వం కల్పించనుంది. కావున గుంతకల్ నియోజకవర్గంలోని (పామిడి, గుత్తి, గుంతకల్) మండలాల్లోని జనసేన శ్రేణులు ఈ ప్రతిష్టాత్మకమైన కార్యక్రమంలో భాగస్వాములు అయ్యి రాష్ట్ర పునర్నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్న జనసేన పార్టీనీ ఆదరించాలని పిలుపునిచ్చారు
ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ గుత్తి పట్టణ అధ్యక్షుడు




పాటిల్ సురేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి బోయగడ్డ బ్రహ్మయ్య, పట్టణ ఉపాధ్యక్షుడు వెంకటపతి నాయుడు, మండల ప్రధాన కార్యదర్శి గోరంట్ల నాగయ్య రాయల్, మండల ఉపాధ్యక్షుడు మిద్దె ఓబులేష్, షాషావలి గులాబీ, శ్రీ ధనంజయ, జింక హేమంత్, ఆముదాల రమేష్, మురళి నాయక్, రంగా ఫీల్డ్ అసిస్టెంట్, సుంకన్న, రవి ప్రకాష్, జిల్లా కార్యక్రమాల నిర్వహణ కమిటీ సభ్యుడు పవర్ శేఖర్, గుంతకల్ నియోజకవర్గ చిరంజీవి యువత అధ్యక్షుడు శ్రీ పాండు కుమార్, ఆటో రామకృష్ణ, కథల వీధి అంజి, సుబ్బయ్య, విజయ్ కుమార్,గిరిధర్ తదితరులు పాల్గొన్నారు

## పర్యాటకంగా విశాఖలో పలు అభివృద్ధి పనులు

### రూ.8,650 కోట్ల పెట్టుబడులతో 50 ఒప్పందాలు
### అసెంబ్లీలో మంత్రి కందుల దుర్గేశ్ వెల్లడి



అమరావతి, **ఫిబ్రవరి 24( రిపబ్లిక్ న్యూస్**
ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగంలో విశాఖ నగరం కీర్తి కిరీటంగా నిలుస్తుందని మంత్రి కందుల దుర్గేశ్ పేర్కొన్నారు. శాసనసభలో ప్రశ్నోత్తరాల్లో భాగంగా విశాఖపట్నం దక్షిణ ఎమ్మెల్యే సీహెచ్ వంశీ కృష్ణ శ్రీనివాస్ అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు. విశాఖపట్నం పరిసర ప్రాంతాల అభివృద్ధికి రూ.8,650 కోట్ల పెట్టుబడులతో 50 ఎంవోయూ ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు మంత్రి తెలిపారు. హబ్ అండ్ స్పోక్ మోడల్‌లో విశాఖను అంతర్జాతీయ స్థాయి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. ÷ఖ-ప్లేన్, క్రూజ్ సర్క్యూట్, హెలీ టూరిజంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు మంత్రి దుర్గేశ్ చెప్పారు. విశాఖను అడ్వెంచర్ , యాంకర్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు. ప్రసాద్ స్కీమ్ కింద సింహాచలం దేవస్థానానికి రూ.54.04 కోట్లు, స్వదేశీ దర్శన్ 2.0 కింద బొర్రా గుహల అభివృద్ధికి రూ.28.87 కోట్లు మంజూరు చేసి పనులు వేగవంతం చేశామని వివరించారు. రుషికొండ, తిమ్మాపురం, సాగర్ నగర్ బీచ్, గోస్తనీ బ్యాక్ వాటర్స్‌లో స్కూబా డైవింగ్, పారా మోటరింగ్ వంటి 10 రకాల జలక్రీడలు ఏర్పాటు చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా కల్పించడంతో మరింత ఊతం వచ్చిందని మంత్రి అన్నారు. క్యారవాన్ పాలసీలో భాగంగా అన్ని ప్రాంతాల్లో క్యారవాన్ పార్కుల ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. విశాఖలో 'హాప్-ఆన్, హాప్-ఆఫ్ డబుల్ డెక్కర్ బస్సులు' సత్ఫలితాలు ఇస్తున్నాయన్నారు. హోమ్ స్టే పాలసీ, బ్రెడ్ అండ్ బ్రేక్‌ఫాస్ట్ విధానంతో 490 హోమ్ స్టేలు ఏర్పాటు చేశామని మంత్రి తెలిపారు. 'సీఆర్‌జెడ్ 19' అమల్లోకి వస్తే పర్యాటక ప్రాజెక్టుల నిర్మాణాలకు ఉన్న అడ్డంకులు తొలగిపోతాయన్నారు. 2019-24 కాలంలో కుదేలైన పర్యాటక రంగాన్ని కూటమి ప్రభుత్వం పట్టాలెక్కించిందని ఆయన వివరించారు. నూతన పర్యాటక పాలసీ 2024-29తో విస్తృతంగా పెట్టుబడులు వచ్చాయన్నారు. విశాఖపట్నం, అమరావతి, తిరుపతిలను పర్యాటక హబ్‌లుగా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి దుర్గేశ్ స్పష్టం చేశారు.

# ఆర్డీటీని అడ్డుకుంటే మూల్యం చెల్లించుకోవాల్సిందే

**లక్ష మందితో ప్రధానికి 'సేవ్ ఆర్డీటీ' పోస్టుకార్డులు -కుందుర్పిలో మార్చి 10న లాంఛనంగా ప్రారంభం**

**ఎఫ్‌సీఆర్ఏ ఆర్డీటీకి రెన్యూవల్ చేయాలి**

**వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య డిమాండ్**

VicenteFerrer
Rural Development Trust



వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య తదితరులు






అత్యాధునిక వసతులతో పేద ప్రజలకు వైద్యం అందిస్తున్న ఆర్డిటి ఆసుపత్రి

**రిపబ్లిక్ స్పెషల్ స్టోరీ, ఫిబ్రవరి 24, అనంతపురం**
ఆర్డీటీని అడ్డుకుంటే మూల్యం చెల్లించుకావాల్సిందేనని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, కళ్యాణదుర్గం నియోజకవర్గ సమన్వయకర్త తలారి రంగయ్య ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కళ్యాణదుర్గం నియోజకవర్గం కుందుర్పిలో మార్చి 10 న కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభిస్తామన్నారు. మంగళవారం వైసీపీ జిల్లా ప్రధాన కార్యాలయంలో పత్రికా విలేఖరుల సమావేశం నిర్వహించారు.

### అధికార పార్టీ నేతలు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు

ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి అనంతపురం జిల్లాకు ఆర్డీటీ అనేది ఒక వరమని, గ్రామీణ ప్రాంతాల్లో పేదల అభ్యున్నతి, విద్య, వైద్యం, క్రీడలు, మహిళా సాధికారతలో ఆర్డీటీ సేవలు అందించిందని తెలిపారు. కేంద్రం ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్ఏ రిజిస్ట్రేషన్ రెన్యూవల్ చేయకపోవడంతో గతంలోనే పెద్ద ఎత్తున ఉద్యమాలు జరిగాయని గుర్తు చేశారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలోనే కాకుండా రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ఆర్డీటీ సేవలు అందిస్తోందన్నారు. ప్రజా సంఘాలతో పాటు అనేక రాజకీయ పార్టీలు ఆర్డీటీకి అండగా నిలిచాయన్నారు. ప్రతి కార్యక్రమానికి వైఎస్ఆర్‌సీపీ మద్దతుగా నిలవడమే కాకుండా భాగస్వామ్యం కూడా అయ్యిందని గుర్తు చేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కళ్యాణదుర్గం సమన్వయకర్త రంగయ్య నాయకత్వంలో బైక్ ర్యాలీ, పాదయాత్ర చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రభుత్వాలకు సమాంతరంగా ఆర్డీటీ సేవలు అందించిందని, అలాంటి సంస్థ మనుగడ నేడు ప్రశ్నార్థకంగా మారే పరిస్థితి వచ్చిందన్నారు. ఓ వైపు ఉద్యమాలు జరుగుతుంటే మరోవైపు అధికార పార్టీ నేతలు మాత్రం ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు.

### ప్రజల భావోద్వేగాలతో ఆడుకోవద్దని సూచన

కేంద్రంతో మాట్లాడాం అని.. స్వయంగా కళ్యాణదుర్గంలో కనకదాస విగ్రహావిష్కరణకు వచ్చిన నారా లోకేష్ కూడా ఆర్డీటీ విషయంలో హామీ ఇచ్చారన్నారు. గతంలో మంత్రులు పయ్యావుల కేశవ్, సత్యకుమార్ కూడా ఆర్డీటీ సమస్యను పరిష్కరిస్తామని చెప్పారని తెలిపారు. కళ్యాణదుర్గం, రాయదుర్గం ఎమ్మెల్యేలు కూడా సీఎం దృష్టికి తీసుకెళ్లాం.. న్యాయం జరుగుతుందని చెబుతూ పత్రికల్లో వార్తలు రాయించుకోవడం మినహా ఒరిగిందేమీ లేదని చురకలంటించారు. ప్రస్తుతం ఆర్డీటీ సేవలు అందించలేక ఆస్తులు అమ్ముకునే పరిస్థితి వచ్చిందని తెలిపారు. ఇక్కడ ఆర్డీటీ లేకపోతే ఆ సంస్థకు వచ్చే నష్టం ఏమీ లేదని, అంతిమంగా ప్రజలు నష్టపోతారని అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. ఆర్డీటీ పరిరక్షణ కోసం వైఎస్ఆర్‌సీపీ ఆధ్వర్యంలో 'సేవ్ ఆర్డీటీ' పేరుతో లక్ష మందితో పోస్టు కార్డులను ప్రధాని నరేంద్రమోదీకి పంపనున్నట్లు ప్రకటించారు. ప్రజల భావోద్వేగాలతో ఆడుకోవద్దని సూచించారు. మతాన్ని బూచిగా చూపి ఆర్డీటీని అడ్డుకుంటే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు.

### నాడు పేద ప్రజలకు ఆశాజ్యోతి .. నేడు మూతపడే పరిస్థితి

నాడు పేద ప్రజలకు ఆర్డీటీ సంస్థ ఆశాజ్యోతి అని, నేడు మూతపడే స్థితిలో ఉందని కళ్యాణదుర్గం నియోజకవర్గ సమన్వయకర్త తలారి రంగయ్య తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే 2025 ఏప్రిల్ నుంచే ఆర్డీటీ సంస్థకు చెందిన అకౌంట్లు ఫ్రీజ్ అయ్యాయన్నారు. వైఎస్ఆర్‌సీపీ హయాంలో ఆర్డీటీకి ఎలాంటి ఇబ్బందులు కలగలేదని చెప్పారు. ఆర్డీటీ కోసం తాము పాదయాత్ర చేస్తే విమర్శలు చేశారని, ఆర్డీటీ విషయంలో తాము రాజకీయాలు చేయదలచుకోలేదన్నారు. ఆర్డీటీ అనేది ఒక కులం, మతానికి సంబంధించిదని కాదని.. ఇక్కడి ప్రజలకు సంబంధించినది తెలిపారు. ఇక్కడ త్రిబుల్ ఇంజన్ సర్కార్ ఉందని... మంత్రులు సత్యకుమార్, పయ్యావుల కేశవ్, అహుడా చైర్మన్ ఉన్నా ఎందుకు నచ్చజెప్పలేక పోతున్నారని ప్రశ్నించారు. చివరకు ఆర్డీటీ సంస్థ క్రెడిబులిటీని ప్రభుత్వమే దెబ్బతీస్తోందన్నారు. మార్చి 10వ తేదీన కుందుర్పిలో 'సేవ్ ఆర్డీటీ' పేరుతో నాలుగు భాషల్లో ప్రధాని మోదీకి లక్ష పోస్టుకార్డులు పంపే కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నామన్నారు. అప్పటిలోగా ప్రభుత్వం ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్ఏ రెన్యూవల్ చేయాలని డిమాండ్ చేశారు.

# నంద్యాల జిల్లా లో "ఇరిగెల" కుటుంబానికి పెద్దపీట

**జిల్లాలో పార్టీ బలోపేతానికి కీలక నిర్ణయాలు తీసుకోనున్న అధినేత**





**నంద్యాల ఫిబ్రవరి 24 (రిపబ్లిక్ న్యూస్) :**
నంద్యాల జిల్లా లో ఆర్లగడ్డ నియోజకవర్గాని కి చెందిన "ఇరిగెల" కుటుంబానికి జనసేన పార్టీలో అధిక ప్రాధాన్యత ఇచ్చి బలోపేతం చేయాలని పార్టీ అధిష్ఠానం అందుకు అనుగుణంగా చర్యలు ప్రారంభించినట్లు జనసేన కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు . నంద్యాల జిల్లా "ఇరిగెల" కుటుంబానికిజనసేన పార్టీ ల్లో సరైన ప్రతినిధిత్వం కల్పించడం ద్వారా అన్ని వర్గాల ప్రజలకు సమాన న్యాయం చేయాలనే లక్ష్యంతో పార్టీ ముందుకు సాగుతున్నది ఆశభావం వ్యక్తం చేస్తున్నారు.అలాగే నంద్యాల జిల్లాలో "ఇరిగెల" కుటుంబ రాజకీయంగా జిల్లాలో బలమైన కుటుంబం కావడంతో జిల్లాలోని అన్ని నియోజకవర్గ మండలాల్లో జనసేన పార్టీ నాయకులతో సఖ్యతగా ఉండడంతో "ఇరిగెల" కుటుంబానికి పెద్దపీట వేయాలని జనసేన పార్టీ అధిష్టానం నిర్ణయించుకున్నట్లు తెలుస్తుంది,.ఇటీవల జరిగిన కూటమి విజయంలో తమ వంతు పాత్ర పోషించిన నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ జనసేన పార్టీ "ఇరిగెల" కుటుంబం నాయకులకు తగిన ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు స్పష్టమైన సంకేతాలు పంపినట్లు తెలుస్తోంది.కష్టపడి పని చేసే నాయకుల ను పార్టీకి విలువైన వారిని గుర్తించి ముందుకు తీసుకెళ్లడం జనసేన పార్టీ సిద్ధాంతంగా జనసేన నాయకులు చర్చించుకుంటున్నారు. ఈ నేపథ్యంలో నంద్యాల జిల్లా ఆర్లగడ్డ జనసేన పార్టీ నాయకులు "ఇరిగెల బ్రదర్స్" మంగళగిరి జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాం తాళ్లూరి ని, ప్రత్యేకంగా మర్యాదపూర్వకంగా కలిశారు పార్టీ లో నంద్యాల జిల్లాలో ఇవ్వాల్సిన పదవులు ప్రాధాన్యత అవకాశాల పై చర్చించినట్లు తెలుస్తుంది విశ్వసనీయ వర్గాల తెలిపిన వివరాల ప్రకారం నంద్యాల జిల్లాలో "ఇరిగెల కుటుంబానికి" తగిన గుర్తింపు, అవకాశాలు కల్పించాలని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు కష్టపడి పని చేసే నాయకులు ఎప్పుడూ మరుగునపడకూడదనే అభిప్రాయం పార్టీ నాయకత్వంలో వ్యక్తమవుతున్నాయి మొత్తం గా చూస్తే నంద్యాల జిల్లా లో జనసేన పార్టీ కి "ఇరిగెల కుటుంబానికి"కి ప్రాధాన్యం పెంచడంతో జనసేన పార్టీ మరింత దృఢపడే అవకాశం కనిపిస్తున్నట్లు రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి

# రెవెన్యూ ఆదాయ లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించాలి

**-జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా ఆదేశాలు**



**నంద్యాల, బ్యూరోఫిబ్రవరి 24 (రిపబ్లిక్ న్యూస్)**
జిల్లాలోని ప్రధాన ఆదాయ వనరులైన ఎక్సైజ్, వాణిజ్య పన్నులు, మైనింగ్, రిజిస్ట్రేషన్, రవాణా తదితర శాఖలకు కేటాయించిన వార్షిక ఆదాయ లక్ష్యాలను వందశాతం సాధించడమే కాకుండా, అధిగమించే దిశగా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో ఆదాయ వనరుల పెంపుపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె శాఖల వారీగా ఆదాయ సాధన పురోగతిని సమీక్షించారు. సమావేశంలో డిఆర్ఓ రాము నాయక్‌తో పాటు ఎక్సైజ్, మైనింగ్, వాణిజ్య పన్నులు, రిజిస్ట్రేషన్, రవాణా శాఖల అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఎక్సైజ్ శాఖ శాఖ మార్చి 31 నాటికి రూ.1,105 కోట్ల ఆదాయాన్ని సాధించే లక్ష్యాన్ని నిర్దేశించగా జనవరి 31 నాటికి 803 కోట్ల ఆదాయం ఆర్జించినప్పటికీ, మిగిలిన రూ.193 కోట్ల లక్ష్యాన్ని మార్చి నెలాఖరు వరకు సాధించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా జీఎస్టీ బకాయిల కింద ఉన్న రూ.80.44 కోట్లను బ్యాంకర్లతో సమన్వయం చేసుకుని వసూలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రిజిస్ట్రేషన్ శాఖకు సంబంధించి మార్చి చివరి నాటికి రూ.201 కోట్ల లక్ష్యం ఉండగా, ఇప్పటివరకు రూ.183 కోట్లు ఆర్జించినట్లు తెలిపారు. మిగిలిన మొత్తాన్ని నిర్దిష్ట కార్యాచరణతో సాధించాలని ఆదేశించారు. రవాణా శాఖ ద్వారా మార్చి నాటికి రూ.160.54 కోట్ల లక్ష్యం ఉండగా, ఇప్పటివరకు రూ.133.79 కోట్లు వసూలైనట్లు తెలిపారు. మిగిలిన రూ.26.75 కోట్ల వసూళ్లను వేగవంతం చేయాలని సూచించారు. లీగల్ మెట్రాలజీ శాఖ నుండి రూ.77 లక్షల లక్ష్యానికి గాను ఇప్పటికే రూ.76 లక్షలు వసూలైనట్లు తెలిపారు. లక్ష్యాన్ని పూర్తిగా సాధించేందుకు కృషి చేయాలని సూచించారు.గత ఆర్థిక సంవత్సరంతో పోల్చితే రెవెన్యూ ఆదాయంలో స్పష్టమైన వృద్ధి కనిపించేలా ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు. ఆదాయ వనరులపై నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తూ, లక్ష్య సాధనలో ఎలాంటి అలసత్వం లేకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

# వేసవిలో నీటి ఎద్దడిని సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు సమగ్ర చర్యలు

**ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో చలివేంద్రాలు - ట్రాఫిక్ కూడళ్లలో చలువ పందిళ్లు ఏర్పాటు చేయాలి**

**వంద శాతం ఇన్‌లైన్ క్లోరినేషన్ అమలు చేయాలి**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**




**నంద్యాల, బ్యూరో,ఫిబ్రవరి 24 (రిపబ్లిక్ న్యూస్)**
రానున్న రోజుల్లో ఎండ తీవ్రత పెరుగనున్న నేపథ్యంలో వేసవిలో నీటి ఎద్దడిని పకడ్బందీగా అధిగమించేలా అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా నీటి మరియు పరిశుభ్రత కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి కాలంలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని సూచించారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో చలివేంద్రాలు ఏర్పాటు చేసి, వాటిలో నిరంతర త్రాగునీటి సరఫరా ఉండేలా చూడాలని ఆదేశించారు. ప్రజా రద్దీ అధికంగా ఉండే ప్రాంతాల్లో తాత్కాలిక త్రాగునీటి సదుపాయాలు కల్పించాలని మున్సిపల్, పంచాయతీ అధికారులకు సూచించారు. అలాగే ప్రధాన ట్రాఫిక్ కూడళ్లలో, సిగ్నల్ ప్రాంతాల్లో చలువ పందిళ్లు ఏర్పాటు చేసి ప్రజలకు ఉపశమనం కల్పించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో త్రాగునీటి సరఫరాలో కేవలం బ్లీచింగ్‌కే పరిమితం కాకుండా, వంద శాతం ఇన్‌లైన్ క్లోరినేషన్ అమలు చేయాలని స్పష్టం చేశారు. ఇన్‌లైన్ క్లోరినేషన్ ద్వారా డయేరియా వంటి నీటిజన్య వ్యాధులను సమర్థవంతంగానివారించవచ్చన్నారు.నీటి ఎద్దడి ఉన్న ప్రాంతాలను ముందుగానే గుర్తించి, ఎక్కడా త్రాగునీటి కొరత లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా ఆళ్లగడ్డ, చాగలమర్రి, సంజామల, ఆత్మకూరు మండలాల్లో చేతిపంపుల మరమ్మత్తుల కోసం పంపిన ప్రతిపాదనలను త్వరితగతిన ఆమోదించి పనులు పూర్తి చేయాలన్నారు. వేసవి కాలంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖలు అప్రమత్తంగా వ్యవహరించి సమగ్ర సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో ఆర్‌డబ్ల్యూఎస్, మున్సిపల్ సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com